1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | అక్టోబర్ 08, 2023 | www.navatelangana.com

ఈ నెల 9 నుండి జడ్చర్ల పట్టణంలో క్రికెట్ పోటీలు

నవతెలంగాణ- మిడ్జిల్

జడ్చర్ల పట్టణంలో ఈ నెల 9 నుండి జనంపల్లి అనిరుద్ రెడ్డి క్రికెట్ లీగల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని అల్వాల్ రెడ్డి స్వగృహంలో క్రికెట్ పోటీల గోడపత్రికను మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగల్ క్రికెట్ పోటీలకు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నుండి పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో గ్రామీణ ప్రాంతాలలో యువకుల ఐకమత్యం కోసమే క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మున్ననూరు సర్పంచ్ జంగయ్య, వెంకటయ్య,మాజీ సర్పంచ్ లు,వెంకటేష్ గౌడ్,శంకర్ నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్,యువజన నాయకులు లక్ష్మారెడ్డి,బీరప్ప,కృష్ణ,సంజీవ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవ తెలంగాణ- మిడ్జిల్



మండల కేంద్రం చెందిన పర్వీన్ బేగం అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న అనిరుద్ రెడ్డి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు రూ. ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి అనిరుద్ రెడ్డి ఎంతో సాయం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పర్వతాలు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపే ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ పరంగా అండంగా ఉంటామని తెలిపారు.

పడకేసిన పాలన

- ప్రభుత్వ శాఖలన్నీ ఎన్నికల పనుల్లో నిమగ్నం
- నోటిఫికేషన్ల సమయంలో పరిపాలన నిర్వీర్యం
- క్లర్కులు మొదలుకొని కలెక్టర్ల దాకా ఫీల్డ్ పనుల్లో ..
- అవస్థలు పడుతున్న నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు

ఎన్నికల నిర్వహణ పనుల్లో అధికారులు నిమగ్నం అయ్యారు. క్లర్కు నుంచి కలెక్టర్ల దాకా ఎన్నికల నిర్వహించే పనుల్లో ఉన్నామని చెబుతున్నారు.దీంతో మండలం, ఆర్డీఓ,కలెక్టర్ కార్యాలయాలకు వచ్చే బాధితులు తీవ్ర ఇబ్బందుల పాలువుతున్నారు. కులం మొదలుకొని పుట్టిన తేది వరకు ఏ ధృవపత్రం తీసుకోవాలన్నా....తహసీల్దార్ కార్యాలయంకు రావాల్సిందే. కార్యాలయం వచ్చిన తర్వాత అధికారుల గైరాజర్‌ను ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్లు, గృహలక్ష్మి,బీసీ, దళిత బంధు వంటివి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అధికారుల అవసర ముంటుంది. మండల కార్యాలయాల్లో వీరు అందు బాటులో లేకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ అవసరాల కోసం ప్రజలు రోజుల తరబడి తిరుగినా పనులు జరగడం లేదు. మొన్న పోలీసు,ఎస్‌ఐ అర్హుల జాబితాను ప్రకటించారు. వీరు నియామకం కావాల్సి ఉంది. వీరికి వెరిఫికేషన్‌లో అనేక ధృవీకరణ పత్రాలు అందజేయాల్సింది. ముఖ్యంగా ఇబీసీ, ఓబీసీ,స్థానిక ధృవ పత్రాలు అందజేయాల్సి ఉంది. నిత్యం వెలువడే నోటిఫికేషన్లకు అవసరమైన పత్రాలు లేక నిరుద్యోగులు అనేక యాతనలు పడుతున్నారు. ఇక తెలంగాణ ప్రభుత్వం అందజేసే గృహలక్ష్మి, దళిత, బీసీ, మైనార్టీ బంధులకు సైతం ధృవీకరణ పత్రాలు అందజేయాల్సింది. సకాలంలో పత్రాలు లేక అవకాశాలు కోల్పోతున్నారు.

ఎన్నికల నిర్వహణలో సిబ్బంది

మరో ఐదారు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానున్నది. దీంతో ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమైయ్యారు. ఇప్పటికే ఎన్నికల నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఓటరు జాబీత సవరణ, ఇవీఎంలపై అవగహన, పోలింగ్‌ల బూతల ఏర్పాటు, పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సిద్ధమౌతున్నారు. ముఖ్యంగా తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు అనేక అవసరాలు ఉంటాయి.భూమి తగాదాలు,ధరణి సమస్యలు, రిజిస్ట్రేషన్‌లు ఇలా ఏ పనికి వచ్చినా... అమలు కావడం లేదు. దీంతో కొంతమంది ఫిర్యాదులు దినోత్సవమైనా సోమవారం అధికారులను కలుస్తున్నారు. అయినా... పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం చేసి బాధితుల అసౌకర్యాన్ని తీర్చాలని పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

ఖాళీలను భర్తీ చేయాలి



ఒక వైపు ఎన్నికలు మరోవైపు ఖాళీల సమస్యతో పనులు జరగడం లేదు.ముఖ్యంగా విద్యార్థులు, యువత తీవ్ర సమస్యలను ఎదురుకుంటున్నారు. ఒక వైపు నోటిఫికేషన్లు పడుతుంటే మరోవైపు తహసీల్దార్ కార్యాలయాలో పనిచేస్తున్న సిబ్బంది ఎన్నికల నిర్వహణలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం తహసీల్దార్ కార్యాల యాల్లో ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఎ. వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, గద్వాల

మంత్రి కేటీఆర్ అచ్చంపేట, గద్వాల పర్యటనలు వాయిదా..!

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు జిల్లా అచ్చంపేట, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆదివారం జరగవలసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన వాయిదా పడింది. ఎన్నికల షెడ్యూలు రెండు మూడు రోజులలో వస్తున్న నేపథ్యంలో అచ్చంపేట, గద్వాల నియోజకవర్గ కేంద్రాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు మంత్రి కేటీఆర్ ఆదివారం హాజరు కావలసి ఉంది. అచ్చంపేటలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పర్యటనలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం సాయంత్రం మంత్రి పర్యటన అనివార్య కారణాల వాయిదా పడినట్లు సమాచారం అందడంతో నిరాశకు గురయ్యారు.మంత్రి పర్యటన వాయిదాకు గల కారణాలు తెలియరాలేదు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవ తెలంగాణ - బాలానగర్.

రాజాపూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై లిక్కర్ కంపెనీ ఎదురుగా శనివారం సాయంత్రం జడ్చర్ల నుండి బైకుపై షాద్‌నగర్ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం వెంకి భాగం నుండి ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు రాజాపూర్ పోలీసులు తెలిపారు. రాజాపూర్ పోలీసులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మండలంలో తిరుగుతుండగా ఎస్సై పోలీస్ సిబ్బంది ఆయన వెంట ఉండగా పోలీస్ స్టేషన్లో ఒకరిద్దరు కానిస్టేబుల్ ప్రజలు సహకరిస్తూ శవాన్ని పక్కకు త్రోసి ట్రాఫిక్ క్లియర్ చేశారు .ఈ మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు.

'కోర్టు కానిస్టేబుల్ బాధ్యతయుతంగా పనిచేయాలి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కోర్టు కానిస్టేబుల్ బాధ్యతయుతంగా పనిచేయాలని నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా పోలీస్ సిబ్బంది క్షమించాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిపి/ఏపీపీ, కోర్టు లైసెన్ ఆఫీసర్స్ , కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ తో సమీక్షా సమావేశం వారు ప్రసంగించారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని వారు సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకూడదని అన్నారు. కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో (కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్) లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు. కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకట రమణ రెడ్డి, రంభక్ష్, సీసీ రామ్ రెడ్డి, ఇన్స్పెక్టర్ బషీర్, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే...

బాలానగర్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా ప్రజా ప్రతినిధులు తమ నియోజక వర్గంలో అభివృద్ధి చేసిన పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శనివారం రాజాపూర్ మండల పరిధిలోని చిన్న రేవెళ్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం రాయపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ,సీసీ రోడ్లు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.మల్లెపల్లి గ్రామం సీసీ రోడ్లు గ్రామపంచాయతీ ఆవరణలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇది గాని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వైద్యశాలను రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు. ఆయన వెంట జడ్పిటిసి కాట్రవత్ మోహన్ నాయక్,ఎంపీపీ సుశీల, రమేష్ నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జీసిసి చైర్మన్ వాలియనాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి.గ్రామ ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలి: కేవీపీఎస్



జడ్చర్ల : ఎస్సీ ఎస్టీలకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలి కేవీపీఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి పరశురాం మీసాల కురుమయ్య అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని క్రిష్ణ మూర్తి గారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 342 జీవో ప్రకారం దళి తులకు 101 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించాలని, అడ్డాకల్, మూసాపేట్,జడ్చర్ల మండలాలలో బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం జీవో జారీచేసి ఏళ్ల గడుస్తున్న కిందిస్థాయిలోని అధికారులు జీవోను అమలు చేయకుండా దళితుల చేత బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఉచిత విద్యుత్ పై తమ సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీలలో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ ,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, బాలరాజు జిల్లా నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

మల్లా బార్ లో నెక్లెస్ మేళా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్, లో గల మల్ల బార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూములో అక్టోబర్ 7వ తేదీ నుండి 14వ తేదీ వరకు నెక్లెస్ మేళ నిర్వహిస్తున్నట్లు స్టోర్ ఇంచార్జి శరత్ తెలిపారు. శనివారం సాయంత్రం గిరిరాజ మాత ఉమె న్స్ మెడికల్ క్లబ్ మెంబర్స్ పుణ్యావతి, చంద్రప్రభ, సౌజన్య, నాగమణి ఈ మేళను ప్రారంభించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ వారం రోజులపాటు ప్రదర్శించే ఈ ఈ ఆభరణాలు ఎంతో అందమైన నైపుణ్యం గల వ్యక్తులు చెక్కిన ఆభరణాలు , హుందాతనానికి నిదర్శనంగా నిలుస్తాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అతిపెద్ద మేల అనకాపల్లి లో వారం రోజులపాటు జరుగుతుందన్నారు. మల్లా బార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం వినియోగదారుల నమ్మకానికి నిదర్శనంగా, అతివేగంగా విస్తరిస్తుందని వారు అన్నారు. మా షో రూమ్ లో బంగారం, వెండి ఏ ఆభరణాలు కొన్న 100% గ్యారెంటీ ఇస్తామన్నారు. పాత బంగారు మాపిడికి మారుపేరు మా మల్లాబార్ షో రూమ్ అని వారు తెలిపారు. వినియోదారులు నమ్మకముతో భారతదేశంతో పాటు విదేశాలలో 330 షోరూములు విస్తరించి నిరంతరం ప్రజలకు నాణ్యమైన ఆవరణలో అందిస్తున్నామని తెలిపారు. ఈ వారం రోజులపాటు జిల్లా కేంద్రంలో జరిగే నెక్లెస్ మేళాలు పట్టణంలోని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ మా షో రూమ్ని సందర్శించి మీకు నచ్చిన మెచ్చిన ఆభరణాలను కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమం కోసం కృషి చేస్తా

మిడ్జిల్ : మత్స్యకారుల సంక్షేమ సంఘానికి మత్స్యకారుల బలోపేతానికి కృషి చేస్తానని మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు ఖ్యాతమోను చెన్నయ్య తెలిపారు. శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో మత్స్య పారసామిక సహకార సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు క్యా త్ర మోని చెన్నయ్య ,ఉపాధ్యక్షులు ఎస్ శీను, కార్యదర్శి డి శేఖర్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ, ఒక్కసారి చిన్న నీటిపారుదల శాఖ నెంబర్ను మూడు టర్ములు మత్స్యపారసానిక సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మాయొక్క సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా జిల్లా సంఘం డైరెక్టర్ గా పోటీ చేసి గెలవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు మత్స్యకారుల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. చదువుదారనే సమాజంలో మార్పు వస్తదని మత్స్యకారుల సంగ పిల్లలందరూ చదువులో రాణించాలని సూచించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



జడ్చర్ల : రేపటిలోగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కార్మికుల (08/10/23)నాటి నుండి జరుగబోయే సమ్మె సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి, రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసిన తర్వాత కూడా, ప్రభుత్వానికి,పురపాలక శాఖ మంత్రి గారికి ,ప్రిన్సిపల్ సెక్రటరీ,గారికి, మున్సిపల్ డైరెక్టర్ గారికి14 రోజుల ముందుగా సమ్మె నోటీసు ఇచ్చిన కూడా ముఖ్యమంత్రి గారు ,అధికారంలోకి రాకముందు ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయకుండా మున్సిపల్ కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐటీయూ బాధ్యులు బాగీ కృష్ణయ, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఆకుల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, మహేష్, కేశవులు అంజమ్మ,కృష్ణ,కార్మికులు. యాదయ్య గిద్ద శంకర్, వాటర్ మెన్ వెంకటయ్య,కరీం, చంద్రమౌళి, రమేష్, పాండు, యాదమ్మ ,అలివేలు, లక్ష్మమ్మ, శివ లీల, 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ అన్నారు. మద్దూరు మండల కేంద్రంలోని , మండల విద్యాధికారి కార్యాలయం ముందు హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు పది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా ఎన్నికల స్టంట్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పేరుతో నిన్న రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు హంగు ఆర్భాటంతో ప్రారంభించారు. కానీ మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల విద్యార్థులకు అప్పులు చేసి నిత్యావసర వస్తువులు కొనుక్కొచ్చి మధ్యాహ్న భోజనాన్ని కొనసాగిస్తున్న 9 నెలల పెండింగ్ బిల్లులను ఇవ్వకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా గౌరవేతనం 3000 చేస్తున్నట్లు ప్రకటించి ఆరు నెలలు గడిచిపోయినప్పటికీ ఇప్పటికీ కూడా పెంచిన వేతనం అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు హనుమంతు ,పద్మమ్మ గోవిందమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు వేతనాలు పెంచాలి

- ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగుణ
- కొనసాగుతున్న ఆశా వర్కర్ల రిలే దీక్షలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

13 రోజులుగా డిమాండ్ల కోసం సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శనివారం భూత్పూర్, అడ్డాకుల మండల కేంద్రాలలో ఆశా వర్కర్లు చేస్తున్న పోరాటానికి దీక్ష శిబిరాలు సందర్శించి ప్రసంగించారు. ఆశాల న్యాయ సమ్మతమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ఆశాలపై ఎదురుదాడి చేస్తూ దేశంలో ఎక్కడాలేనీ జీతాలు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పడం అబద్ధ ప్రచారమని తమిళనాడు కేరళ కర్ణాటక ఢిల్లీ పుదుచ్చేరి రాష్ట్రాల్లో తెలంగాణ కన్నా ఎక్కువ జీతాలు ఇస్తున్నారని. కానీ ప్రభుత్వం ఆశాలపై నిర్బంధం ప్రయోగిస్తూ ఆశా పోరాటాన్ని నీరుగార్చడానికి మంత్రులు ఎమ్మెల్యేలు అబద్ధ ప్రచారం చేయడం తగదన్నారు.ఇందులో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ ఆశ యూనియన్ నాయకులు యాదమ్మ కవిత అను రాధ మంగమ్మ మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ డు వేతనం ఇవ్వాలని చేస్తున్న రిలే దీక్షలు కొనసాగుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ తెలిపారు. ఆశా వర్కర్లకు 18,వేలు నెలకు ఇవ్వాలని రిలే దీక్షలు శనివారం టీటీడీ కళ్యాణం మండపం దగ్గర రిలే దీక్షలు వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అను గుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను నెలకు 18000 పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సాధన, జిల్లా నాయకులు యాదమ్మ, పద్మ ,భువనేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం మీదట నిరవధిక దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు నర్మదా, శిరీష ,సుగుణ, విజయలక్ష్మి, జుబేదాబేగం, చంద్రకళ ,శోభ రాజేశ్వరి ,రాధిక,సుజాత,,యాదమ్మ ,లక్ష్మమ్మ ,స్వర్ణలత, తిరుపతమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు కనీసం వేతనం అమలు చేయాలని ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్య దర్శులు లక్ష్మి విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నామని అన్నారు చాలు చాలని జీతాలతో కుటుంబాలు గడవడం కష్టం గా ఉందన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్య కర్తలు పద్మ ,జ్యోతి ,యాదమ్మ, పారిజాత, విమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ - బాలానగర్

ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి చీరలు పంపిణీ చేయాలని ఆదేశించారు. శనివారం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో సర్పంచ్ మల్లేష్ యాదవ్ .ఎంపీటీసీ ప్రదీప్ కుమార్ .మాజీ డైరెక్టర్ మల్లేష్. ఏ నరసింహులు మహిళలకు గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : తెలంగాణ ఆవిడ బిడ్డల ఆత్మగౌరవం కోసమే రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని.సర్పంచ్ పేరికిటి వెంకట్ రామిరెడ్డి, ఎంపిటిసి కోట్ల రాములమ్మ లు అన్నారు. మహమ్మదాబాద్ మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సమక్షం కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి హాజీ, సీసీ వెంకటమ్మ,వివో ఏ వెంకటమ్మ,వివోఏ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్ రాలేదనే మనస్తాపంతో యువకుడు మృతి

- మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన..
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగణ -ధరూర్

ధరూర్ మండల కేంద్రానికి చెందిన దేవర్షన్ అనే యువకుడు మంగళవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఒక మార్కుతో జాబ్ రాలేదని మనస్తాపంతో గురువారం ఇంట్లో ఉరి వేసుకోని మృతి చెందారు. విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మృతి చెందిన యువకుని తల్లి దౌలమ్మ తండ్రి నర్సప్ప సభ్యులను పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. వీరి వెంట రాష్ట్ర కన్స్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్ కుమార్, ధరూర్ సర్పంచ్ పద్మమ్మ ఎంపిటిసి దౌలన్న పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, ధరూరు చంద్రశేఖర్ రెడ్డి,సల్వా రెడ్డి,విజయ్ రెడ్డి, భీమ్ రెడ్డి, కే శ్రీనివాసులు యూత్ ప్రధాన కార్యదర్శి. సంజీవ్ స్మాట్ ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత్ సింహారెడ్డి, సత్తన్న, రాములు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు ప్రజలందరూ ఉన్నారు.



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మిడ్జిల్

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వము లక్ష్యమని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ లేవని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గొల్ల కురుమల కమ్యూనిటీ భవనం, పద్మశాలి కమిటీ భవనం, ముదిరాజ్ కమ్యూనిటీ భవనం, భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులతో భూమి పూజ చేశారు. అనంతరం. కురుమ యాదవుల కమ్యూనిటీ భవనాన్ని ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి రేఖ బాలుతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. 20 మంది ట్రైలర్లకు కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్, బిజెపి , పార్టీలే పరిపాలించిన గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయాల కతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. వృద్ధులకు, వితంతులకు , వికలాంగులకు ఒంటరి మహిళలకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పింఛన్ ఇస్తున్నామని తెలిపారు. గృహ లక్ష్మీ పథకం ద్వారా లబ్ధిదారులకు 3 లక్షల రూపాయలతో సొంత స్థలం ఉంటే ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. డప్పు వాయిద్యాలతో ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బోయిన్పల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, జైపాల్ రెడ్డి , నాయకులు గంజి శేఖర్, గోపాల్, తిరుపతి నాయక్, రమేష్, జగన్ గౌడ్, పాల్గొన్నారు.

మోడీని ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారతదేశాన్ని మతదేశంగా విభజించడానికి ప్రయత్నిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎఐసీసీ టీపీసీసీ ఆదేశాలను అనుసరించి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ తమ అధికార ట్విట్టర్ ఖాతాలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని రావణ్ గా మార్ఫింగ్ చిత్రీకరించినందున మోడీ దిష్టిబొమ్మ దహనం తలపెట్టారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ గారు. టిపిసిసి స్పోక్ పర్సన్ జహీర్ అక్తర్ గారు. పట్టణ అధ్యక్షులు లక్ష్మీ యాదవ్. అజ్మత్ అలీ. రాములు యాదవ్. శ్రీనివాస్ గౌడ్. సాయిబాబా. నాగరాజు. .చంద్ర శేఖర్. ఏర్పుల నాగరాజు. బండి మల్లేష్. బాలస్వామి. సుభాష్ కత్రి. ఫాహిమ్. పయాజ్. గుల్లం జహీర్. అబ్దుల్ హక్. శ్రీరామ్. సల్మాన్. రామాంజనేయులు. జగదీష్. మురళి. శ్రీనివాస్. గూడెం వెంకటయ్య. అలీ. సంజీవ్ కుమార్. వెంకటలక్ష్మి. సుజాత. తదితరులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి పెద్దపీట

- బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి నిరంజన్ రెడ్డి శంకుస్థాపనలు



నవతెలంగాణ - పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం రహదారుల నిర్మాణాలకు పెద్దపీట వేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. రాంపురం నుండి రామమ్మపేట, రంగాపూర్ నుండి రాంపురం, పాత పల్లి నుండి నాగసానిపల్లి, గుమ్మడం క్రాస్ రోడ్డు నుండి తిప్పాయపల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి నిరంజన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు.ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, సర్పంచులు బసవరాజ్, ఆశన్న, గట్టయ్య, రవీందర్ నాయుడు, రమాదేవి ఎంపీటీసీలు లావణ్య మొగులయ్య తోపాటు టిఆర్ఎస్ నాయకులు వనం రాములు గౌని బుచ్చారెడ్డి తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నూతనగా కానిస్టేబుల్ ఎంపికైన అభ్యర్థులకు సన్మానం



నవ తెలంగాణ-రేవల్లి

గోపాల్ పెట్ మండలం బుద్ధారం గ్రామానికి చెందిన చిక్కంద్ర శేఖర్ మరియు ముంత అశోక్, వంగూరి రవీందర్, మోటూరి రాజేశ్వరి తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ లో ఈ నలుగురు కానిస్టేబుల్ ఎంపికయ్యారు కాగా. బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు యస్ శ్రావణ్ కుమార్ శనివారం సెలెక్ట్ అయిన అభ్యర్థుల ఇంటింటికి వెళ్లి ఆయన అభ్యర్థులను సన్మానించి వారితో మాట్లాడుతూ, పట్టుదలతో కష్టపడితే ఏదైనా సాధించగలరని, ఇది ఒక నిదర్శనం అని, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎప్పుడు పిల్లల పట్ల ఉండాలని అన్నారు. అనంతరం స్వీట్లు తినిపిస్తూ నూతన ఎంపికైన కానిస్టేబుల్ కు శుభాకాంక్షలు తెలిపారు. పానుగంటి కురుమయ్య, మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండి గౌస్ పాషా, అభ్యర్థుల తల్లిదండ్రులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు తరలిన నాయకులు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం ఆత్మకూరు అమర చింత మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి)నాయకులు శనివారం అలంపూర్ నుండి ఎమ్మార్పీఎస్స్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మహా పాదయాత్ర శనివారం అలంపూర్ నుండి నుండి ప్రారంభిస్తున్న సందర్భంగా పాదయాత్రకు మద్దతుగా వివిధ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఇటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజ్జ పాగ లక్ష్మణ్, కట్టెల మండి రాజు, అరుణ్ కుమార్, వెంకటేష్ ,కురుమూర్తి, దేవరపల్లి కురుమన్న, భగవంతు, జానకి రాములు,తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశా కార్యకర్తల సమ్మె



నవతెలంగాణ- వీపనగండ్ల

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె మండల కేంద్రంలో కొనసాగుతుంది. ఆశ కార్యకర్తలకు భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే సమ్మె ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాని లక్ష్మి పార్వతి రాధమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలో శనివారం నాడు సమ్మె చేస్తున్న ఆశాల దగ్గరికి ఆల వెంకటేశ్వర్ రెడ్డి వెళ్లి చర్చించారు.వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా సౌకర్యాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బీసన్న మృతి



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని ఆజ్జకోలు గ్రామానికి చెందిన చిన్న పెంటన్నమేడేపల్లి బీసన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శనివారం నాయకులతో కలిసి కుటుంబాలని పరామర్శించారు.భౌతిక కాయాలకు పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యానిచ్చి పలు విషయాలపై వివరించారు.వీరి వెంట జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,ఎంపిపి జన్ను పద్మావతి వెంకట్ నారాయణ,సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, ఎంపీటీసీ కావలి రాములు, డైరెక్టర్ కుర్వ నరసింహులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి,నాయకులు ఉన్నారు.

కంప్యూటర్ల బహుకరణ సాంకేతిక విద్యకు ప్రోత్సాహం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే సదుద్దేశంతోవెరిక్షణాలిటీసీడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో గుంటి శివకృష్ణ విజ్ఞప్తి మేరకు తాడూరు మండలం అల్లాపూర్ గ్రామంలోని యుపిఎస్ పాఠశాలకు యాజమాన్యం మూడు కంప్యూటర్స్ సెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు చిన్నప్పటినుండే సృజనాత్మకతను వెలికి తీసేందుకు తాము నిరంతరం పనిచేస్తున్నామని అందులో భాగంగానే పాఠశాలకు కంప్యూటర్లను అందించారు. గుంటి శివకృష్ణ మాట్లాడుతూ తమ గ్రామంలోని పేద విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించేందుకు కంపెనీని అడగడం జరిగిందన్నారు. వారు స్పందించి బహుకరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి ఉంటి శివకుమార్ మరియు కంపెనీ టీం పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

గ్యారంటీ లేనోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

- పార్టీలకతీతంగా అందరికి సంక్షేమ పథకాలు
- పలు గ్రామాల్లో శంకుస్థాపనలు,ప్రారంబాలు
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి..

నవతెలంగాణ - మదనాపురం

గ్యారంటీ లేని కాంగ్రెస్ వాళ్ల మాటలను నమ్మి మోసపోవద్దని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మండలంలోని అజ్జకొలు గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమి పూజ చేసి దంతనూర్,గోవిందహళ్లి, కొత్తపల్లి ,నెల్విడి,కొన్నూర్,ద్వారకనగరం, తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శనివారం నాడు శంకుస్థాపనలు చేసి ప్రారంబించి గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ సారథ్యంలోనే పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అధికారం ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి చేయవు కానీ ఆదర్శంతో సంక్షేమ రాష్ట్రమైన తెలంగాణలో పనికిమాలిన గ్యారంటీలతో కాంగ్రెస్ పాలన చేయాలని వెర్రి వేషాలు వేస్తుందన్నారు.రైతులు,మహిళలకు, వృద్దులకు,పెళ్ళింటీలకు, పథకాలు అమలు పరుస్తూ కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచారని వెల్లడించారు.అలాంటి నాయకుడి వల్లే రాష్ట్రం సుభిక్షంగా ముందుకు



సాగుతుందన్నారు. ఆయా గ్రామాల్లోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేసి లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.నెల్విడిలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను ప్రారంభించి పూజలు చేపట్టారు. అనంతరం కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతి వెంకట్ నారాయణ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,వైస్ ఎంపిపి యాదమ్మ గోపాల్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సర్పంచులు రామ్ నారాయణ, వాకిట బ్రహ్మమ్మ సత్యం, శ్రావణి,శ్రీనివాసులు, అరుణరమేష్,కోట్ల రాములమ్మ తిరుపతయ్య, జగన్,అనిత శేఖర్,ఎంపిటిసిలు కావలి రాములు,కురుమన్న,శరత్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి,జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపిస్వామి,వాసిరెడ్డి,ప్రవీణ్ రెడ్డి, నాగన్న యాదవ్, రమేష్ తదతరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ -వీపనగండ్ల

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తూముకుంట గ్రామం నుంచి జాలు బాయి తండా మధ్యలో 4 .60 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి బ్రిడ్జిని ఎమ్మెల్యే ప్రారంభం చేశారు అదేవిధంగా గ్రామ శివారులో ఉన్న మల్లెపు వాణి వాగుపై 5 .13 కోట్లతో చెక్ డాం నిర్మాణానికి, వల్ల భాపురం గ్రామ సమీపంలో నిర్మాణానికి 7 . 74 కోట్లతో చెక్ డాం నిర్మాణానికి, బొల్లారం గ్రామ శివారులో వానికట్ట పునవృద్ధరణ సామర్థ్యం పెంపు కోసం 15. 4 కోట్లతో చేపట్టవలసిన పనులకు



కొల్లాపూర్ ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మరొకసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కల్పించాలని, మీ ఆశీర్వాదంతో మళ్లీ నన్ను కొల్లాపూర్ లో గెలిపించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, తూముకుంట ఎంపీటీసీ రాము, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి , పి జెపి, డి ఈ, భావన భాస్కర్, ఏ ఈ ఈ, ప్రభు, లస్కర్లు, వెంకటస్వామి, తిరుపతయ్య పంచాయతీరాజ్ శాఖ డీఈ చెన్నయ్య, ఏ ఈ విద్యాసాగర్ రెడ్డి, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రమణ, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బి ఆర్ ఎస్ మండల నాయకులు, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ గౌడ్, లోకా రెడ్డి ,జగన్ రెడ్డి, సాయిరాం, కరుణాకర్ రెడ్డి, ఏ టూరి ,కురుమయ్య, ఆంజనేయులు,పాల్గొన్నారు

జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ- చిన్నంబావి

చిన్నంబావి మండలం పెద్దమరూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి ఉప సర్పంచ్ బిసన్న భూమి పూజ చేశారు. ఎన్.ఆర్ ఈజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా సర్పంచ్ మాట్లాడుతూ కుల వృత్తులకు రైతులకు అండగా ఉంటూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందని పేర్కొన్నారు. వ్యవసాయానికి సాగునీరు, ఉచిత కరెంట్‌తోపాటు పంట పెట్టుబడి కోసం రైతుబంధు, రైతు కుటుంబాలకు ఆసరాగా



రైతు బీమా పథకం అండగా నిలుస్తున్నాయని, గొల్లకురుమలకు ఉచితంగా గొర్రెలు, రజక, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నరన్నారు. అర్హులైన వృద్ధులకు, బీడీ కార్మికులు, గృహలక్ష్మి దళిత బంధు ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులందరికీ ఆసరా పింఛన్లు, ఆడబిడ్డ పెండ్లికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం, సర్కారు దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తూ పల్లెలు అభివృద్ధి బాటలో నిలిపేందుకు పంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి ఉప సర్పంచ్ బీసన్న, సింగిల్ విండో చైర్మన్ బాగ్గారి నరసింహారెడ్డి యస్.శ్రీనివాసులు వార్డు సభ్యులు, గడ్డం నరహరి పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు స్థానిక టీఆర్ఎస్ నాయకులు లోకేష్ యాసిన్ తుమ్మకుంట మల్లయ్య కే పెద్ద బాలయ్య కే కృష్ణయ్య తిరుపాలు పెంటయ్య తెలుగు చంద్రయ్య తెలుగు కృష్ణయ్య తెలుగు వెంకటేశ్వర్లు బాల్ శేషయ్య నారాయణ రావు మునగాల మద్దిలేటి వంగూరు బాలకృష్ణ మాల కిష్టయ్య జయరాములు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చీరల పంపిణీ



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం, వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగించారు. మండల పరిధిలోని రెచింతల గ్రామంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాను సారం గ్రామ సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహ, ఎంపిటిసి అలివేలుబీసన్న, వార్డు మెంబర్లు భాస్కర్ ,నీరజ బాలరాజు, కొండమ్మ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటన్న,జనరల్ కార్యదర్శి కే సామెల్ పాల్గొన్నారు.

చిన్నంబావి : చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామంలో కేసీఆర్ బతుకమ్మ పండుగ కానుకగా తెలంగాణ ఆడపడుచులకు పెద్దమారు గ్రామ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పిటిసి వెంకటరమణమ్మ సింగల్ విండో చైర్మన్ బంగారి నరసింహారెడ్డి ఉప సర్పంచ్ బీసన్న బతుకమ్మ చీరల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆడప డుచులకు బతుకమ్మ చీరలు లను పంపిణీ చేశారు . కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పెద్ద మారు గ్రామ సర్పంచ్, శ్రీధర్ రెడ్డి చిన్నంబావి మండల ఎంపీపీ, సోమేశ్వరమ్మ జడ్పిటిసి, కేసిరెడ్డి. వెంకటరమణమ్మ వైస్ ఎంపీపీ పుష్పలత ఉప సర్పంచ్ బిసన్న మండల్ బిఆర్ఎస్ నాయకులు అధికారులు ఎంపీడీవో నారాయణ తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ ఆర్ఐ రాములు ఎంపీవో రామస్వామి డీలర్ మోహన్ కే లక్ష్మయ్య ఎస్. శ్రీనివాసులు తుమ్మకుంట మల్లయ్య కే పెద్ద బాలయ్య కే కృష్ణయ్య తిరుపాలు పెంటయ్య తెలుగు చంద్రయ్య తెలుగు కృష్ణయ్య తెలుగు వెంకటేశ్వర్లు బాల్ శేషయ్య నారాయణ రావు మునగాల మద్దిలేటి వంగూరు బాలకృష్ణ మాల కిష్టయ్య జయరాములు తదితరులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు





మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులు బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకోవాలని బతుకమ్మ చీరలను పంపిణీ చేసినట్లు సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం తెలిపారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో శనివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు గ్రామ మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి కావలి రాములు, ఉప సర్పంచ్ రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ కుర్వ నరసింహులు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు శ్రీనివాసులు,కరగడ్ల మల్లేష్,మక్బుల్, యాదయ్య, బోయిని శ్రీను ,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని.కల్వరాళ్ల గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, ఎండి, సర్దార్ మహిళలకు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోహన్, టిఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్ పంచాయతీ కార్యదర్శి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

బహుజన బిడ్డను ఆశీర్వదించండి

- నాగర్ కర్నూల్ లో జరిగిన అభివృద్ధిలో ప్రత్యేకత ఏమీ లేదు
- జనసేన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభ్యర్థి వంగ లక్ష్మణ్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అత్యధిక సామాజిక వర్గంకు చెందిన బీసీ బిడ్డగా మీ ముందుకు వచ్చాను. మనమెంత మందిమో అంత వాటా ఇవ్వకుండా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం జరగాలని కోరుతూ జనసేన పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలబడుతున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన వారం తా ఈ ప్రాంతానికి వరగబెట్టిందేమీ లేదు. అందుకే వంగ వంశం నుండి వచ్చిన నాకు అత్యధిక ఓట్లను వేసి గెలిపించాలని జనసేన పార్టీ నాగర్కర్నూల్ అభ్యర్థి వంగ లక్ష్మణ్ గౌడ్, కోరారు. నాగర్ కర్నూల్ లో జరిగిన అభివృద్ధిపై సమీక్షించడానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక కారిడార్ యాడికి పోయిందని విమర్శించారు. కాగితం పరిశ్రమ కాటన్ సిమెంటు చేనేత వంటి అనేక పరిశ్రమలకు అవకాశాలు ఉన్నప్పటికీ నాయకులు విస్మరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ లో నిర్మించిన ట్యాంక్ బండ్ సిసి రోడ్ల తోనే అభివృద్ధి పూర్తి కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. నాగర్ కర్నూల్ రెడ్డి ప్రాంతానికి ఏమైనా తెచ్చాడా అని ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యేకు ఇక్కడ ఐదు రూపాయలకే అన్నం అనే ఆలోచన ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి వాగ్దానాలు ఇచ్చి ఎన్నికలు పూర్తి కగానే సమస్యలను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. బహుజన రాజ్యం కోసమే తన తపన తప్ప వ్యక్తిగత ఆస్తులు సంపాదించుకోవడం తన ఉద్దేశం కాదన్నారు. నేను పూర్తి చేయడం ద్వారా బీసీ సామాజిక వర్గాలలో ఏ మేరకు చైతన్యం వచ్చినా నైతికంగా విజయం సాధించినట్లేనని గుర్తు చేశారు. రాజ్యం గుర్తుపెట్టుకొని అటువంటి రాజ్యాన్ని బీసీలు అస్తగతం చేసుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు సామాజిక న్యాయం: ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - మిడ్జిల్

ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని గత 29 సంవత్సరాలు నుండి ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాది నాయకత్వంలో శాంతియుతంగా నిరసనలు, ర్యాలీలు ,సభలు, నిర్వహిస్తున్న పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లంపూర్ నుండి హైదరాబాద్ వరకు విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభోత్సవానికి శనివారం మండల కేంద్రం నుండి సురేష్ మాది ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల నాయకులు గణేష్ మాదిగ ,ఆనంద్ మాదిగ, రాజు మాదిగ, భాస్కర్, ఆంజనేయులు, ప్రశాంత్, రాజు, వంశీ, మహేష్, రాములు, బాలు, చందు, బాలస్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన వ బి జ్జ ,అయ్యన్న రెండు రోజుల క్రితం మృతి చెందారు. శనివారం ఎంపీటీసీల జిల్లా ఫోరం సంఘం అధ్యక్షులు, ఇంద్రకంటి, వెంకటేష్, గ్రామ సర్పంచ్ మౌలాలి, గ్రామస్తులు విజయ భాస్కర్ రెడ్డి, ధనుంజయుడు, రామన్ గౌడ్, చిన్నారెడ్డి, వలిశెట్టి, వెంకట స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో, గ్రామస్తులు మీసాల మోహన్ వీరయ్య మీసాల కుర్మయ్య, ఉడుత కురుమయ్య, పిచ్చయ్య లక్ష్మయ్య మీసాల రాముడు మీసాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

సాదాసీదగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం సాదసీదగా జరిగింది.ఎంపీపీ జన్ను పద్మావతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి అజ్జకోలు ఎంపిటిసి రాలేకపోగా మిగతా ఎంపీటీసీలు హజరయ్యారు.17 గ్రామాల సర్పంచులకు గాను ఆరుగురు సర్పంచులు రావడంతో సమావేశ మందిరం అధికారులతోనే నిండిపోయింది.ఆయా శాఖల అధికారులు అభివృద్ధి పనులు,సమస్యలపై వివరిస్తుంటే ప్రజల అవసరతపై కొందరు సర్పంచులు మాత్రమే వెల్లువెత్తారు.ముఖ్యంగా అంగన్ వాడీ సెంటర్లపై,కేజీబివి సీసీ కెమెరాల సమస్యలపై అధికారులు చర్చించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, వైస్ ఎంపిపి యాదమ్మ,ఎంపీడీఓ నాగేందర్, డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, సర్పంచులు కురుమూర్తి,రామ్ నారాయణ, శివశంకర్, అంజనేయులు,శ్రావణి,అనిత, ఎంపిటిసిలు కురుమన్న,శరత్ రెడ్డి, సరస్వతి, శారద ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆసరా లేని కుటుంబానికి చేయూత



నవ తెలంగాణ -రేవల్లి

మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన గౌళ్ళ నరసింహ (63) సతీమణి బాల మశమ్మ. శుక్రవారం సాయంత్రం సుమారు 5.00 సమయంలో గౌళ్ళ నరసింహ్మా తమ ఎద్దులను నీళ్ల తాపడానికి అని ఊరిలోని ఉన్న పెద్ద చెరువు వద్దకు కొట్టుకొని వెళ్ళాడు. ఎద్దులు నీళ్ల తాగుతున్న క్రమంలో ఎద్దులు చెరువులోకి వెళ్లి గల్లంత కావడంతో, అది గమనించిన నరసింహ వాటిని కాపాడబోయి మృతి చెందాడు. గల్లంతయిన రెండు ఎద్దులు కూడా మరణించాయి. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మాజీ మంత్రి జిల్లాల చిన్నారెడ్డి మరియు కాంగ్రెస్ మాజీ ఎంపీపీ మేఘా రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించారని, నాగపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డి మల్లయ్య, యూత్ ప్రెసిడెంట్ కార్తిక్ రెడ్డి, సీనియర్ నేతలు సుల్తాన్, వేణుగోపాల్, కేశవులు, బండరాయి పక్కుల స్వామి, రామాచారి, చంటి, మల్లేష్, శుభాహన్, మిద్దె రాములు, మేకల మల్లయ్య వీరి అందరి ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి, భరోసా కల్పించి, 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం పోస్టు కార్డుల ఉద్యమం

నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ చేయాలని సాధన సమితి సభ్యులు శనివారం గాంధీ చౌక్ నందు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకముందే రెవెన్యూ డివిజన్ గెజిట్ విడుదల చేయాలని తెలిపారు. ఇచ్చి పోస్టు కార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి కి పంపనట్లు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ ,అశ్విని కుమార్, ఆనంద్ ,కొండా పురం రాము, నాగేంద్రం , బోరెల్లి రాము,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్ కర్నూల్
ఆదివారం | అక్టోబర్ 08. 2023 | www.navatelangana.com

జిల్దార్ తిప్పా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు శంకుస్థాపన

◆ శ్రీ రంగదాస్ జిల్దార్ తిప్పా ప్రాజెక్టుగా నామకరణం

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి గ్రామంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జిల్దార్ తిప్పా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆనాడు రంగదాసు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వెంగళరావుని తీసుకొచ్చి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, గత పాలకులు ఈ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం ద్వారా ముక్కిడిగుండం, మొల్లచింతలపల్లి గ్రామ రైతాంగం ఎన్నో అవస్థలు పడి వలసలు వెళ్లారని ఎమ్మెల్యే అన్నారు. మొల్ల చింతలపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక అయిన జిల్దార్ తిప్ప ప్రాజెక్టుకు రూ.31కోట్లను మంజూరు చేయించి రైతులకు నీళ్లు అందించడమే కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ ప్రాజెక్టుకు శ్రీ రంగదాస్ జిల్దార్ తిప్ప ప్రాజెక్టు అని నామకరణం చేయనున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

నవ తెలంగాణ-కందనూలు

ఎన్నికల నియమాలను అమలు చేస్తూ ప్రజలు పూర్తి స్వేచ్ఛతో ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత కల్పిస్తూ, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, జిల్లా ఎస్పీ కే.మనోహర్‌తో కలిసి పోలీస్, అటవీ, జీఎస్టీ కమర్షియల్ టాక్స్, రవాణా, ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా ఎన్నికల్లో పటిష్ట నిఘా ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ మద్యం, నార్కోటిక్ పదార్థాలు, గుడుంబా, రశీదులు లేనటువంటి విలువైన ఆభరణాలు, అక్రమ డబ్బు ఎట్టిపరిస్థితుల్లో జిల్లాలో సరఫరా, రవాణా జరగడానికి వీలు లేదన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల పరిస్థితులు పోలీసు అదుపులో ఉంటాయని



కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నియమాల అమలుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తూ, స్థానికంగా పరిస్థితులను అదుపులో ఉంచుకొని, సమాచార వనరులను బలోపేతం చేసుకోవాలని కలెక్టర్ పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులకు సూచించారు. ప్రజావ్యవస్థకు సమాజానికి భంగం కలిగించే వ్యవస్థీకృతమైన కార్యకలాపాలను పకడ్బందీగా నిరోధించాలని, అలాంటి చర్యలు జరగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి జిల్లాలోకి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు నిఘా బలోపేతం చేస్తూ పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ బాగా పెంచాలని, వాహన తనిఖీలను పకడ్బందీగా చేయాలన్నారు. కమర్షియల్ టాక్స్, రవాణా అటవీ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుడుంబా నాటుసారాపై ఎక్సైజ్ అధికారులు ప్రతిరోజు దాడులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వెంకటయ్య, డీఈఓ గోవిందరాజులు, ఎలక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సమన్వయంతో విధులు నిర్వహించాలి'

కందనూలు : ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమస్యలు తలెత్తకుండా సజావుగా విధులు నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని కాబట్టి ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్, దివ్యాంగుల ఓటర్ల జాబితా ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ కల్పించేందుకు సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలు దాదాపుగా 5వేల మంది ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. దివ్యాంగులైన 15,336 మంది ఓటర్లు ఉన్నారని, 80 సంవత్సరాలు దాటిన 9,161 మంది ఓటర్లు ఉన్నారని, వారి వివరాల ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసే విధంగా ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల శిక్షణ సమావేశంలో డిపిఓ కృష్ణ, జిల్లా ట్రైనర్స్ చంద్రశేఖర్ బాలరాజ్, ఈడియం నరేష్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

'ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి'

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీ గా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కే.సీతారామారావు సూచించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈనెల 16 నుంచి అక్టోబర్ 26వ తేదీ వరకు పరీక్షలు జరగనుండగా, జిల్లా కేంద్రంలో ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్, జిల్లా పరిషత్ బాలిక ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఓపెన్ పరీక్షలు 2 కేం ద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ స్కూ ల్ పరీక్ష లకు 390మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలి పారు. పదో తరగతిలో 178మంది, ఇంటర్మీ డియట్లో 170 మంది విద్యార్థులు, అలాగే ఈనెల 30 నుం చి జరగనున్న ప్రాక్టికల్ పరీక్షలకు 42మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకునేలా అవగాహన కల్పించడంతో పా టు పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, వైద్యశిబిరాలు, విద్యుత్ సౌ కర్యం కల్పించాలని సూచించారు. ప్రశ్నపత్రాల



భద్రతతో పాటు సమాధాన పత్రాలను పంపించే సమయాన తగు జా గ్రత వహించాలన్నారు. సమావేశంలో డీఈఓ గోవిందరా జులు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, ఆర్టీసీ డీఎం దేవరాజ్, సి-సెక్షన్ తహసిల్దార్ జాకిర్ అలీ, బాలుర ఇంట ర్మీడియట్ కళాశాల ఉపన్యాసకులు బి.నరసింహ, పోస్టల్, వైద్య ఆరోగ్య, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పదవుల కోసం పార్టీ మారలే : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-వెల్దండ

పదవుల కోసం ఏనాడు పాకులాడలేదని కేవలం ప్రజాసేవ చేసేందుకు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ వెల్దండలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన నారాయణరెడ్డికి మట్ట వెంకటేయ్య గౌడ్ సాదరంగా ఆహ్వానించి పుష్ప గుచ్ఛాం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకే రాజకీయాల్లోకి వచ్చానని, కానీ నేను అనుకున్న లక్ష్యం ప్రజలకు సేవ చేయాలనుకున్న లక్ష్యం నెరవేరలేదన్నారు. నాకు పదవులు వచ్చాయి తప్ప. ఆ పదవులతో నేను బీద ప్రజలకు ఎలాంటి సేవ చేయలేకపోతున్నాననే ఆవేదనతో పార్టీ మారి కల్వకుర్తి ప్రజలకు అభివృద్ధి రుచి చూపిస్తానన్నారు. ప్రభుత్వం ఎన్నెన్నో నోటిఫికేషన్లు విడుదల చేసిన, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగులు సంవత్సరాల తరబడి చదివిన చదువులు వృధా అవుతున్నాయన్నారు. గడిచిన 9ఏళ్లలో నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇయ్యలేని నీస్సయిస్థితిలో ఉండి ప్రజలకు ఏమి చేయలేకపోయానన్నారు. అంతకుముందు రెండు సంవత్సరాలు కష్టపడి కల్వకుర్తి



నియోజకవర్గానికి సాగునీరు తీసుకువచ్చానన్నారు. ప్రభుత్వం ఎన్ని హామీలు ఇచ్చిన ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేనే బాస్. కానీ ఆ ఎమ్మెల్యే ఏది అడగడు ఏది తీసుకురాడు కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేయడు. కాంగ్రెస్‌లో చేరి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారథ్యంలో కల్వకుర్తిని అభివృద్ధిలో నడిపించేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, వెంకటయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, ఎర్ర శీను, జోగయ్య, రాజశేఖర్, రమేష్, రామకృష్ణ, తిరుపతి, రాజు, శంకర్ నాయక్, పురుషోత్తం ఉన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

బిజినేపల్లి : మండలంలోని సాయినిపల్లి గ్రామంలో శుక్రవారం కొంగరి రాములమ్మ(60) అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ యువ నాయకులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. సాయిన్‌పల్లి గ్రామ సర్పంచ్ అవంతి వారి కుటుంబాన్ని పరామర్శించి కూచుకుల్ల రాజేష్ రెడ్డి పంపిన ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఖుషి, కురుమయ్య, వేముల శివ, మాజీ ఉప సర్పంచ్ కటికే బాలాజీ, ఖుషి, సురేష్, రేకుల నాగరాజు, మస్కూరి చందు ఉన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఆశా వర్కర్లుగా పనిచేసిన ప్రతి ఒక్కరికి ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె నేటికీ 13వ రోజుకు చేరుకుంది. శనివారం ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని సంఘీభావాన్ని తెలి పారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ, పీహెచ్‌సీ మండల అధ్యక్షురాలు రాణి, పద్మ, సునీత, హసీనా శకుంతల, వనిత, లలితమ్మ, అన్నపూర్ణ, రేణుక, కరుణ, ఈశ్వరమ్మ, శాంతమ్మ, హాస్లీ, లలితమ్మ పాల్గొన్నారు.

కోడేరు : ఆశ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆశ వర్కర్ల యూనియన్ గౌరవ జిల్లా అధ్యక్షులు వి.పర్వతాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు.

తెలకపల్లి : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు డి.చంద్రకళ అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాసు లక్ష్మణ్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏం.విజయ్ గౌడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ముందు ఆశ వర్కర్ల సమ్మె శనివారం నాటికి 13వ రోజు చేరుకోవడంతో నిరాహార దీక్షలు చేరాయి. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివలీల, చెన్నమ్మ, గౌరమ్మ, ఒకలా దేవి, గీత, దీప, అరుణ, రేణుక, మహాలక్ష్మి పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు 13వ రోజు రిలేదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు చెన్నమ్మ, శశికళ, పార్వతమ్మ వరలక్ష్మి పాల్గొన్నారు

బల్మూరు : ఆశా వర్కర్లు 13 రోజుల నుంచి సమ్మె చేస్తూ ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కనబడటం లేదా అని వారు ప్రశ్నించారు. 13వ రోజు సమ్మె శిబిరంలో రిలే దీక్షలు చేపట్టాలన్న పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు నీళ్లు, అన్నం మానేసి ఒకరోజు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో విజయ, సోనా భాయ్, రాధా, లక్ష్మి, భారతి, విజయ, జయ, సైదమ్మ, చిట్టెమ్మ, యాదమ్మ, రమాదేవి, ప్రమోదమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయావరణంలో 13వ రోజు ఆశ వర్కర్లు సమ్మెకు, ఒక్కరోజు నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల కార్యదర్శి ఉమాదేవి, మండల కమిటీ సభ్యులు సూర్యకళ, సుమతి, మహేశ్వరి, మాధవి, పద్మ, స్వాతి, వసంత, అలివేలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కోసం ప్రతి నిత్యం తమ వంతు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు న్యాయం చేయాలని శనివారం 13వ రోజు సమ్మెలో భాగంగా మెడలో దండలు వేసుకొని వినూత్న రీతిలో నిరసన చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మండల కార్యదర్శి నర్మద, జంగమ్మ, పద్మ, నిర్మల, పుష్ప, జంగమ్మ, వెంకటమ్మ, రాణి, నాగమణి, సరస్వతి, సుజాత, చంద్రకళ, జానకమ్మ, రాధ, బాలమణి, మణెమ్మ, భాగ్యలక్ష్మి, భాగ్య, అమృత, చెన్నమ్మ, మంజుల, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించి వారి సమస్యలు పరిష్కరించాలి



తెలకపల్లి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 10రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో నిరసన సమ్మెలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు బతుకమ్మలతో నిరసన చేసి ఎమ్మార్వో సిబ్బంది వెంకటేష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గోపాస్ లక్ష్మణ్, కార్మికులు సరస్వతి, స్వప్న, గీతా, రాణి, ప్రశాంతి, పార్వతమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

వంగూరు : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా 10వరోజు శనివారం వంటా-వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు చింతా ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్యక్షురాలు కలమ్మ, కమిటీ సభ్యులు అలివేలు, భారతమ్మ ఈశ్వరమ్మ, అంజనమ్మ, యాదమ్మ బుచ్చమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, సుజాత, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఊరుకొండ : ఊరుకొండ మండలానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులుకు అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు స్రవంతి, కృష్ణమ్మ, కవిత, నిరంజన్, మల్లీశ్వరి, మాధవి, కమలమ్మ యశోద, పద్మ, కవిత, రేష్మ బేగం, చెన్నయ్య పాల్గొన్నారు.

రేపటి నుండి మున్సిపల్ ఉద్యోగుల సమ్మె

కొల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య శనివారం సమ్మె నోటీసు ఇచ్చారు. రేపటి నుండి మున్సిపల్ వర్కర్స్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ నాయకులు జై వెంకటరమణ, ప్రసాద్, రమణ,రాము, ఈశ్వర్,



శేఖర్, రఘువరన్ గౌడ్,భగవాన్, సతీష్, అర్జున్, జాఫర్, బాలస్వామి, కుర్మయ్య, సాయిలు, చిరంజీవి, మున్నయ్య, గోవిందమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRICIPLE DISTRICT JUDGE,VIKARABAD ; DISTRICT AT;VIKARABAD
M.V.O.P.No.6 2020

Between;
Murali S/o,Vadde,Mogulaiah aged about;10,years,Occupation;Student Minor represented by his natural father vadde,mogulaiah S/o,Chinna,Hanmaiah Age;45,Years,Occupation;Agriculture R/o,Rusumpally,Village of Gandeed Mandal,Mahabubnagar,District.
...PETITIONER/PETITIONER
And
1.Mr.Kamanpally Devaiah S/o,Rajalingam Age;28,years,Occu:Owner of motor cycle No.AP-22-AR-5824 R/o,House.No.3-36 Chinthaalapally Village Vangoor Mandal Nagarkurnool Dist.
2.Palle,Maibaiah@Maibu S/o,Venkataiah Age:23 Occupation:Driver of Motor cycle B.No.AP-28-AR-5824 R/o,Chinnavarval, Village Gandeed Mandal,Vikarabad,Dist.
... RESPONDENTS/RESPONDENTS
Sir
Please take notice that the above O.P. has been filed by the petitioner for injuries sustained by him in motor accident and above mentioned M.V.O.P is posted on 25-10-2023 at 10-30 A.M for your Respondeet.No.1 appearance if you fails to appe ar on the said date and time through personally or advocate the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
B.VENKAT REDDY
Advocate
House.No.2-330
Advocates colony,Pargi
Vikarabad dist
Connsel for the petitioner

మహరాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి నాగర్‌కర్నూల్ జిల్లా
I.A.No. 408 / 2023
I.N
O.S.No. 731/2021

మధ్య
తర్నికంటి మేడిబాయి లక్ష్మికళ
...... వాది
మరియు
తర్నికంటి మేడిబాయి లింగయ్య మరియు ఇతరులు
.....ప్రతివాదులు

ఇందుమూలంగా యావన్మంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తర్నికంటి @ మేడి బాయ్ లక్ష్మి కళ D/o లక్ష్మయ్య,W/O కె.మల్లేష్,వయస్సు 25 సంవత్సరాలు,వృత్తి గృహిణి,R/o దిండి చింతపల్లి వంగూరు మండలం,కల్వకుర్తి తాలూకా, నాగర్‌కర్నూల్ జిల్లా. ప్రస్తుతం R/o రేపల్లి గ్రామము మరియు మండలం. నాగర్‌కర్నూల్ జిల్లా.
అయిన నేను క్రింద తెలియ పరిచిన ప్రతివాదుల పైన భాగ పరిష్కారం కోసం గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తి నందు దావా వేశాను. దావా ఓ.ఎస్ నెం. 731/2021
టు,
1).టి.లింగయ్య తండ్రి సాయిలు వయస్సు 90 సంవత్సరాలు,వృత్తి.వ్యవసాయం.
2).టి.రాములు తండ్రి లింగయ్య వయస్సు 55 సంవత్సరాలు,వృత్తి.వ్యవసాయం.
3).టి.లక్ష్మయ్య తండ్రి లింగయ్య వయస్సు 50 సంవత్సరాలు.వృత్తి వ్యవసాయం.
4).టి చంద్రయ్య తండ్రి లింగయ్య వయస్సు 46సంవత్సరాలు.వృత్తి.వ్యవసాయం.
పై నలుగురి నివాసం డిండి చింతపల్లి,వంగూర్ మండలం,కల్వకుర్తి తాలూక,నాగర్‌కర్నూల్ జిల్లా.
5).మద్దెలబండ బుగ్గమ్మ భర్త బాలయ్య వయస్సు 49 సంవత్సరాలు. వృత్తి.వ్యవసాయం.నివాసం మరిపల్లి,ఉప్పునుంతల మండలం,నాగర్‌కర్నూల్ జిల్లా.
6).జి.సుగుణమ్మ భర్త బాబు,వయస్సు 47 సంవత్సరాలు,వృత్తి.వ్యవసాయం.నివాసం పొలి శెట్టిపల్లి.బల్మూర్ మండలం,నాగర్‌కర్నూల్ జిల్లా.
7).కంపల్లి నిరంజనమ్మ భర్త సాయిలు,వయస్సు 45 సంవత్సరాలు,వృత్తి.వ్యవసాయం.
8).టి.రవి తండ్రి లక్ష్మయ్య,వయస్సు 20 సంవత్సరాలు,వృత్తి,వ్యవసాయం.
9).టి.లక్ష్మిదేవి భర్త లక్ష్మయ్య,వయస్సు 17 సంవత్సరాలు,వృత్తి,వ్యవసాయం.
10).టి.సుజాత భర్త లక్ష్మయ్య వయస్సు 15 సంవత్సరాలు,వృత్తి,వ్యవసాయం.
పై నలుగురి నివాసం డిండి చింతపల్లి,వంగూర్ మండలం,నాగర్‌కర్నూల్ జిల్లా.
వాది ప్రతివాదులకు చెందిన భూమి ;

సర్వే నెం.77/ఈఈ1	విస్తీర్ణం 01-00 గుంటలు
సర్వే నెం.78ఈ1	విస్తీర్ణం 00-12 గుంటలు
సర్వే నెం.78/ఏ1	విస్తీర్ణం 00-33 గుంటలు
సర్వే నెం.145/ఏ/1/2	విస్తీర్ణం 01-32 గుంటలు
సర్వే నెం.147/2/ఏ/1/2	విస్తీర్ణం 01-04 గుంటలు
సర్వే నెం.137/ఏ/ఏ	విస్తీర్ణం 01-09 గుంటలు
సర్వే నెం.145/ఏ/1/1	విస్తీర్ణం 00-19 గుంటలు
సర్వే నెం.147/2/ఏ/1/1	విస్తీర్ణం 01-28 గుంటలు
సర్వే నెం. 147/1/ఏ/1	విస్తీర్ణం 00-06 0గుంటలు
సర్వే నెం. 148/ఏ	విస్తీర్ణం 02-02 గుంటలు
సర్వే నెం. 149/3/loo	విస్తీర్ణం 00-25 గుంటలు
సర్వే నెం. 163/ఏ	విస్తీర్ణం 00-22 గుంటలు
సర్వే నెం. 164/ఏ	విస్తీర్ణం 00-06 గుంటలు
సర్వే నెం. 165/ఏఏ	విస్తీర్ణం 00-18 గుంటలు
సర్వే నెం. 166/ఏఏ	విస్తీర్ణం 02-30 గుంటలు

మొత్తం విస్తీర్ణం 15-06 గుంటల భూమి పైన భాగ పరిష్కా రం కొరకు దావా వేసి ఉన్నది.వాది,ప్రతివాదుల మధ్య ఉన్న ఆస్తిపై భాగ పరిష్కారం కొరకు గౌరవ న్యాయ స్థానం కల్వకుర్తి నందు దావావేసిన్నాము.దావా నంబర్ ఓఎస్.నం731యొక్క 2021 ఇట్టి దావా మీ హాజరు కొరకు ఉన్నది.అయినా మీకు కోర్టు నుండి ఎన్ని సార్లు సమన్లు పంపినా కాని మీరు కోర్టుకు హాజరుకావడం లేదు.కావున మీరు స్వయంగా కానీ మీ తరుపున న్యాయవాదితో గాని 15-11 - 2023 నాడు ఉదయం 10గం టల30 నిమిషములకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు,కల్వకుర్తి గారి ముందు హాజరు కాగలరు లేని యెడల మీకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఇవ్వడం జరుగుతుందని ఈ ప్రకటన ద్వారా సమస్త ప్రజానికానికి ప్రతివాదులకు తెలియజేయడం అయినది.
//కోర్టు ఉత్తర్వుల ప్రకారం//
ఇట్లు
వి.రాంబాబు
ఎం.యశ్వంత్
న్యాయవాదులు
నాగర్‌కర్నూల్
ఫోన్ నెంబరు;9490146550



అచ్చంపేటలో మంత్రి కేటీఆర్ పర్యటన వాయిదా..

అచ్చంపేట : అచ్చంపేట ప్రగతి నివేదిక సభ పేరుతో అచ్చంపేటలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ అనివార్య కారణల వల్ల వాయిదా పడినట్లు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తెలిపారు. సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్వల్ప వైరల్ ఫీవర్‌కు గురి కావడంతో డాక్టర్లు రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇవ్వడంతో సభకు రాలేకపోతున్నారని మంత్రి కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బహిరంగ సభ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరుత్సాహానికి గురి కానవసరం లేదన్నారు. సమావేశంలో రైతు సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, ఉన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు 27 గ్రామపంచాయతీలలో మహిళలకు దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అక్కి లావణ్య, ఉప సర్పంచ్ నర్మదా, ఎంపీటీసీ రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీద్, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గణేష్ రావు, హరినాథ్, రాజా రంగారావు, కొమ్ము లక్ష్మయ్య, ఎల్లాగౌడ్, జనార్ధన్, రఫీ, రామస్వామి, కార్యదర్శి ఆజీబాబు పాల్గొన్నారు.

'టీచర్ల బదిలీలపై హైకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం'

కొల్లాపూర్ : టీచర్ల బదిలీలపై హైకోర్టు స్టేను స్వాగతిస్తున్నామని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్పీటీఏ) స్టేట్ జనరల్ సెక్రటరీ రోహిత్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదోన్నతుల తర్వాతనే బదిలీలు చేపట్టాలని అధికారులకు, మంత్రికి విజ్ఞప్తి చేసిన దానిని పెడచెవిన పెట్టారని, అధికారులు, విద్యాశాఖ మంత్రి ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను పరిగణలోకి తీసుకుంటే ఉపాధ్యాయులు నేడు హైకోర్టును ఆశ్రయించేవారు కాదన్నారు. ఇప్పటికైన విద్యాశాఖ మంత్రి, అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాలను అనుగుణంగా, టెట్ అర్హత విషయంలో కౌంటర్ దాఖలు చేసి, పదోన్నతులు నిర్వహించిన తరువాతనే బదిలీలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి : మండలంలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఎంఏ తెలుగు విద్యార్థులకు బోధించేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ తెలుగులో రెండు పోస్టులకు గాను అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 9న సాయంత్రం 4గంటల లోపు కళాశాలలో పూర్తి బయోడేటాతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పీజీలో 50శాతం పర్సెంటేజీతో పాటు పీ.హెచ్.డి, నెట్, సెట్, బోధనా అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 10న నాగర్‌కర్నూల్‌లో గల ప్రభుత్వ సైన్స్ కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

'ఖాతాదారుల సొమ్ములకు బాధ్యత బ్యాంకుదే'



అచ్చంపేట రూరల్ : భారతీయ స్టేట్ బ్యాంక్ అచ్చంపేట బ్రాంచ్‌లో దాచుకు న్న డబ్బులకు పూర్తి బాధ్యత బ్యాంక్ భరిస్తుందని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆ శాఖ బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ భాష అన్నారు. శనివారం అచ్చంపేటలోని తనను కలిసి ఈనెల 4న జరిగిన ఘటన గురించి వివరణ కోరిన నవతెలంగాణ పాత్రికేయుడు కే.ఎల్.నారాయణరావుకు మేనేజర్ సమాధానం ఇస్తూ భారతీయ స్టేట్ బ్యాంకు ఖాతాదారులు దాచుకున్న డబ్బులకు పూర్తి బాధ్యతగా బ్యాంకు వ్యవహరిస్తుందని, బ్యాంకు సిబ్బంది చేసే తప్పిదాలకు, మోసాలకు ఖాతాదారులను బలి చేయలేమని, ఖాతాదారుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని ఎప్పటికీ పోగొట్టుకోవని ఆయన తెలిపారు. తమ బ్రాంచ్‌లో క్లర్క్‌గా పని చేస్తున్న బి.కిరణ్‌కుమార్ ఖాతాదారుల డబ్బులను అక్రమంగా ఇతరుల అకౌంట్‌కు ఆ డబ్బులను ట్రాన్స్ఫర్ చేసి మోసగించిన ఘటనలో విచారణ జరుగుతుందన్నారు. మోసానికి పాల్పడిన కిరణ్‌కుమార్‌ను ఆర్బీఐ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి : డీఈఓ



కందనూలు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ముద్దునూరుకు విచ్చేసి సంగ్రహణాత్మక మూల్యాంకనం శనివారం పరీక్షను ఎలా నిర్వహిస్తున్నారని పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను కచ్చితంగా మదింపు చేయాలని, ఉన్నతికి సంబంధించి బేస్ లైన్ టెస్ట్‌కు సంబంధించి విద్యార్థుల సమాధాన పత్రాలను నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా సామర్థ్యాలను సాధించని విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. ఎఎంఓ షర్ఫుద్దీన్ ఉన్నతికి సంబంధించిన వివరాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆ పాఠశాలలో ఉపాధ్యాయులకు తగు సూచనలు చేస్తూ తొలిమెట్టు కార్యక్రమం ప్రణాళికతో విద్యా బోధన చేసినట్లయితే విద్యార్థులు సులువుగా నేర్చుకుంటారని ప్రతిరోజు పీరియడ్ ప్లాన్‌కు అనుగుణంగా 45నిమిషాల విద్యాబోధన, 45నిమిషాల వర్క్ బుక్‌ను ప్రతిరోజు విద్యార్థులు చేయించాలన్నారు. అలాగే 5రోజుల బోధన, 6వ రోజు మూల్యాంకనాన్ని తప్పనిసరిగా రికార్డ్ చేయాలన్నారు. వర్క్‌బుక్స్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. SEAS PRACTCE TESTS ఎప్పటికప్పుడు పరీక్ష నిర్వహించి మార్కులను రికార్డు చేయాలన్నారు. మన ఊరు -మనబడి పనులను కూడా త్వరితంగా పూర్తి చేయించాలన్నారు. ఫేస్ రికగ్నిషన్ సిస్టం యాప్‌లో విద్యార్థులను రిజిస్ట్రేషన్ చేసి ప్రతిరోజు అటెండెన్స్ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత



కోడేరు : కోడేరు శివారులోని 356 సర్వే నెంబర్‌లో 20గుంటల భూమి, 371 సర్వే నంబర్లో 11గంటలు, 372లో 5గుంటలు పూట్ ఖరాబ్ దేవాలయ భూమి అక్రమంగా ఆక్రమించుకొని కోడేరుకు చెందిన వెంకటరెడ్డి అనే వ్యక్తి అధికారులను తప్పుదోవ పట్టించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు మోకాపై ఉన్న నక్షలో ఉన్న ప్రకారం సర్వే చేయించి సదరు వ్యక్తిపై చర్య తీసుకోవాలని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, వెంకటస్వామి, రవి,శ్రీకాంత్ ఉన్నారు.

పంచాయితీ కార్యదర్శులకు రెగ్యులర్ నియామక పత్రాలు

అచ్చంపేట : డివిజన్ పరిధిలో పనిచేస్తున్న 34మంది జూనియర్ పంచాయ తీ కార్యదర్శులకు తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేసిన సందర్భంగా శని వారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జూనియర్ పంచా యతీ కార్యదర్శులకు రెగ్యులర్ నియామక పత్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలం గాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో చేస్తున్న సేవలు చూసి వారిని రెగ్యులరైజేషన్ చేశారని పేర్కొ న్నారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

'ప్రాజెక్టు పేరుతో గ్రామస్తులను భయపెడుతున్నారు'

బల్మూరు : మండల పరిధిలోని మైలారం గ్రామంలో నీటి నిలువ రిజర్వాయ ర్ ప్రాజెక్టు ఏర్పాటు అవుతుందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారని ఈ నెల 8న ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి ఐటీ మంత్రి కేటీఆర్ రాకను గ్రామస్తులు అందరితో కలిసి, అడ్డుకొని తీరుతామని గ్రామ సర్పంచ్ శ్రీనివాసు లు తెలిపారు. గ్రామ సమీపంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ పేరుతో ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వ పరంగా ఎలాంటి ప్రతిపాదనలు ఉన్నాయని గ్రామస్తులకు చెప్పకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో రిజర్వాయర్ సంగతి గ్రామస్తులకు గాని సర్పంచ్‌గా తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఇంకా చెప్పాలంటే ఎన్నికల సమయంలో మైలారం ఒక్క గ్రామం లేకున్నా ఇతర గ్రామాలకు సాగునీరు వస్తుందని నచ్చజెప్పి ఓట్లు దండుకునేందుకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేస్తున్న ఎత్తుగడలో భాగమేనన్నారు. ప్రాజెక్టు పేరుతో పైలాన్ శంకుస్థాపనకు వస్తున్న మంత్రి కేటీఆర్ మైలారం గ్రామ ప్రజలకు నష్టం జరగకుండా చూస్తానని కచ్చితంగా హామీ ఇవ్వాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

గణపతికి ఎంపీటీసీ పరామర్శ

కొల్లాపూర్ రూరల్ : ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కొల్లాపూర్ మండల పరిధిలోని రామ్ నాయక్ తండాకు చెందిన గణపతి డెంగ్యూ జ్వరంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీటీసీ పాండు నాయక్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు ఆసుపత్రికి చేరుకొని బాధితుడినీ పరామర్శించి అత్యవసర ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, చిరంజీవి నాయక్, ఉన్నారు.

అధికార అహంతో ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్యే

- మొలచింతలపల్లి గ్రామ సర్పంచ్ కొమ్ము రాజు యాదవ్

కొల్లాపూర్ రూరల్ : శనివారం కొల్లాపూర్ మండల పరిధిలోగల మొలచింతలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి జిల్దార్ తిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొమ్ము రాజు యాదవ్ కు అధికారులు ఎలాంటి ఆహ్వానం కూడా అందించలేదు.స్థానిక గ్రామ సర్పంచ్ లేకుండా ఎమ్మెల్యే గ్రామంలో కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారు. గ్రామానికి ప్రథమ పౌరులై అయిన గ్రామ సర్పంచ్ లకు భీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే కనీస మర్యాద ఇదేనా.ఎమ్మెల్యే అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మేము కూడా ప్రజల ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకుని వచ్చిన ప్రజా ప్రజాప్రతినిధులమే. సర్పంచుల హక్కులకు భంగం కలిగిస్తే ఉరుకునే ప్రసక్తే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

షాప్ ప్రారంభోత్సవం

బిజినేపల్లి : మండలంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంత బజారు నందు శ్రీ వెంకటేశ్వర రూరల్ మార్ట్ ఎస్‌హెచ్‌జీ సభ్యులు (తయారు చేసిన నాణ్యమైన వస్తువులు అమ్మడం) ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న మహిళా సంఘాలు తాము నైపుణ్యతతో చేసుకున్న వస్తువులను ఈ షాప్ కు సరఫరా చేయవచ్చని ఆ మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ఇది తోడ్పాటు ఉంటుందని ఆయన తెలియజేశారు అదేవిధంగా ఏపీఎం రజిత మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ గ్రూపులోని సభ్యులు తయారు చేసినటువంటి వస్తువులను ఈ షాప్ లో విక్రయించడం జరుగుతుందని మండలంలోని ఈ సంఘం సభ్యులైన తమ నైపుణ్యతకు తగ్గట్లు మురుకులు అప్పడాలు జొన్న పిండి కారంపొడి పసుపు బియ్యం లాంటి వస్తువులను తయారుచేసి ఇస్తే కొనుగోలు చేస్తామని ఆమె తెలిపారు నాబాడు నిధుల విడుదలైన7.52 లక్షల రూపాయలతో మూడు సంవత్సరాలకు సరిపడే నిధులు విడుదల చేసి వాటికి సంబంధించిన షాపు రెంటు సేల్స్ మాన్ జీతంతోపాటు వాడి సంబంధించిన అవసరాల కోసం ఈ నిధులను ఉపయోగించుకోవచ్చని ఆమె తెలియజేశారు కార్యక్రమంలోస్థానిక ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ జడ్పీటీసీ, ఎంపీటీసీ చీర్ల బాలస్వామి మార్కెట్ మాజీ చైర్మన్ గంగన మోని కురుమయ్య టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులిందర్ రెడ్డి ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు మంగి విజయ్, నర్సింగ్ రావ్, డీఆర్‌డీఓ లక్ష్మీనారాయణ, అడిషనల్ డీఆర్‌డీఓ, డీపీఎం నరసింహులు, అరుణ, ఏపీఎం రజిత, సిసిలు రామస్వామి, లక్ష్మణ్, నిరంజన్, మండల మహిళా సమఖ్య అకౌంటెంట్, స్వామి పాల్గొన్నారు.

కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా



ఊరుకొండ : చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి.. కష్టాలను కన్నీళ్లను అనుభవిస్తూ.. కన్నతల్లి కూలి పని చేసి తనతో పాటు తన ఇద్దరు తమ్ముళ్లను చదివించిందని అప్పటినుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే సంకల్ప బలంతో కష్టపడి చదివి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించానని ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన బ్యాగరి చెన్నయ్య తెలిపారు. చెన్నయ్య నవతెలంగాణతో మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుల్ తుది ఫలితాలలో రంగారెడ్డి జిల్లా రాచకొండ కమిషనరేట్ ఏ.ఆర్. కానిస్టేబుల్ విభాగంలో కానిస్టేబుల్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉరుకుంద గ్రామానికి చెందిన బ్యాగరి లక్ష్మమ్మ కీ.శే. శ్రీనయ్య దంపతులకు పెద్ద కుమారుడినని మేము ముగ్గురం అన్నదమ్ములమని వివరించారు. తన తండ్రి తాను చిన్నతనంగా ఉన్నప్పుడే మరణించడంతో తల్లీ లక్ష్మమ్మ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ తమ ముగ్గురిని కష్టపడి చదివించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశించినట్లు తెలిపారు. తమకష్టానికి ఫలితంగా కుమారుడు పోలీస్ జాబ్ సాధించడం పట్ల తల్లి ఆనందం వ్యక్తం చేసిన్నట్లు చెప్పారు. మా గ్రామం నుండి కానిస్టేబుల్ గా ఎంపిక కావడం మాకు ఎంతో గర్వంగా ఉందని గ్రామ ప్రజలు, యువకులు హర్షం వ్యక్తంచేశారు. పోటీ పరీక్షలకు ఇష్టంతో, ఒక ప్రణాళిక ప్రకారం చదివితే విజయం తప్పకుండ సాధిస్తామని, నాకు ఈ ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని చెన్నయ్య ఆనందం వ్యక్తం చేశారు.

కమ్యూనిటీ హాల్‌కి ఎంఎల్సీ నిధులు

కందనూలు : తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ నాగర్‌కర్నూల్ మండలం గన్యాగుల గ్రామం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమ్యూనిటీ భవనానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ తన ఎంఎల్సీ నిధుల నుండి 5లక్షలు రూపాయలు కేటాయించారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్రం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నూకం వెంకటేష్ గన్యాగుల సొసైటీ అధ్యక్షులు ఎర్రవోలు మహేష్ పాల్గొన్నారు. సందర్భంగా డాక్టర్ బండ ప్రకాష్‌కు గన్యాగుల మత్స్య కారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నూతన జీపీ భవనం ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని అదిరాల గ్రామంలో నూతనంగా 15 లక్షల 75 వేల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం స్థానిక సర్పంచ్ బాలమ్మ కురుమయ్య తో కలసి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు .తదనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా అహర్నిషలు శ్రమిస్తున్నరని, పల్లే ప్రగతి ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమని భావించి పల్లేలను అభివృద్ధి దిశగా పయాణించేలా కృషి చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, మాజీ సర్పంచులు జకుల నరసింహ, పవన్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు చిట్టెమ్మ ఎల్లమ్మ , గ్రామబిఆర్ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, వినోద్ రెడ్డి, నరేష్ ,రాజు ,సాయి రెడ్డి, సుధాకర్, వెంకటయ్య లక్ష్మయ్య ,రాములమ్మ, రవీందర్, పరమేష్, చంద్రమౌళి ,శేఖర్, రవి, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖేలో ఇండియా ఖో ఖో లీగ్ రెఫ్రిగా సామరమేష్

నవతెలంగాణ-కందనూలు



తమిళనాడు రాష్ట్రంలో క్రిష్ణగిరి జిల్లాలోని హొసూర్ పట్టణంలో ఈనెల 6, 7, 8 తేదీలలో ఖేలే ఇండియా జూనియర్ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి ఖోఖో లీగ్స్ జరుగుతున్నాయి. ఈ పోటీలలో జాతీయస్థాయి ఖోఖో న్యాయ నిర్ణయితగా విధులు నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన, జిల్లా పరిషత్ పెద్ద ముద్దునూరు పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు సామరమేష్ . జాతీయ స్థాయి ఖేలో ఇండియా ఖోఖో లీగ్ రెఫ్రిగా ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు మాజీ కార్యదర్శి వెంకటయ్య ఎస్ పి సి జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డి. స్ట్రాంగ్ టీచర్ శెట్టి సార్ అభినందించారు అని నాగర్‌కర్నూల్ జిల్లా కోకో అసోసియేషన్ ఇన్చార్జి నిరంజన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సంక్షేమ పథకాల పేరుతో మభ్యపెడుతున్న ఎమ్మెల్యేలు..!

- దళిత బందు కోసం ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు
- అధికార పార్టీ నాయకులకే పథకాలు వర్తింపు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దాదాపు ఐదేళ్లపాటు ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యేలు సైతం ఇప్పుడు వారి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల ఆశ చూపి రాబోయే ఎన్నికలలో అధికార పార్టీకి అండగా నిలవాలని కోరుతున్నారు. ఇటీవల దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బందు, మైనార్టీ బందు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన ప్రజా ప్రతినిధులు వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప. లబ్ధిదారుల ఎంపిక మాత్రం చేపట్టడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సంక్షేమ పథకాల కోసం ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ సంక్షేమ పథకాలు మాత్రం అర్హులైన వారికి అందకుండా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే వర్తింప చేస్తున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

దళితబందు కోసం క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు..



ఇప్పటికే మొదటి విడత దళితబంధు పథకంలో నియోజకవర్గాలలో ప్రతి గ్రామానికి ఒకటి రెండు యూనిట్ల చొప్పున మంజూరు చేశారు. ఈ పథకం ద్వారా ఒకేసారి రూ.10లక్షల వస్తుండడంతో దళిత యువకులు దళితబంధు పథకం కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తుందని తెలియగానే పదుల సంఖ్యలో యువకులు కార్యాలయం వద్ద నిరీక్షిస్తున్నారు. గత 6 నెలలుగా ఇదే తంతు కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో మరోసారి లబ్దిదారుల ఎంపిక చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించడంతో ప్రతి గ్రామం నుంచి 20, 30 మంది యువకులు దళితబంధు పథకం కోసం ఎదురుచూస్తున్నారు. వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూలు వచ్చే అవకాశముంది. ఎన్నికలలోపు దళితబంధు పథకం వచ్చేది కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. గతంలో దళితబంధు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగలేదని అందులో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగినట్లు సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. ఈసారి నిజమైన లబ్ధిదారులకు దళితబంధు పథకం వర్తిస్తుందా లేదంటే పైరవీకారులకు వర్తిస్తుందా అన్నది వేచి చూడాలి.

గృహలక్ష్మి పథకం కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు..

రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల ముందు ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి నియోజకవర్గాలలో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో గంటల తరబడి మీసేవ కేంద్రాల ఎదుట నిలబడి దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక ఇప్పటికి చేపట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత లబ్ధిదారుల ఎంపిక జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. లబ్ధిదారులకు మాత్రం అదిగో వచ్చే ఇదిగో వచ్చే అంటూ ఎమ్మెల్యేల అనుచరులు ఆశ పెడుతూ వారి చుట్టూ తిప్పుకుంటున్నారు. దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు పథకాల వల్ల ప్రభుత్వానికి నష్టం వాటినే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

- 16 మందిపై బైండోవర్ కేసుల నమోదు
- జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశాలతో జిల్లాలోని తెలకపల్లి, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ సర్కిల్ పరిధిలోని పలు మండలాల గ్రామాలల్లో శనివారం గుడుంబా స్థావరాలపై ఆకస్మికంగా దాడులు నిర్వహించినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు. తమ సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 2,680 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా, 48 లీటర్ల నాటుసారా, 6 లీటర్ల అక్రమ మద్యం, 960 కిలోల నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని, మూడు వాహనాలను సీజ్ చేసి 13మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని ఐదు సర్కిళ్ల పరిధిలో 50మంది ఎక్సైజ్ అధికారులతో పాటు జిల్లా ఎక్సైజ్ టాస్కోర్స్ అదికారులు శనివారం నిర్వహించిన దాడుల్లో పాల్గొన్నరని జిల్లా ఎక్సైజ్ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు.

- 810 కేజీల నల్లబెల్లం, 450 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- టాస్కోర్స్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్

తెలకపల్లి : అక్రమ నాటుసారాను తయారు చేస్తున్న స్థావరాలపై పక్కా సమాచారంతో శనివారం టాస్కోర్స్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి 27 బ్యాగులలో 810 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకోవడంతో పాటు 450 లీటర్ల నాటుసారా తయారీకి వాడే బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా టాస్కోర్స్ ఎక్సైజ్ సిఐ కే పరమేశ్వర్ గౌడ్ తెలిపారు ఆయన అందించిన వివరాల ప్రకారం తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారి కుంట తండా గుట్టపైన నాటుసారా తయారు చేస్తున్నారన్న పక్కా సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి దాడులు నిర్వహించగా పరిస్థితిని గమనించిన గుర్తు తెలియని నాటుసారా తయారీదారుడు పరారైనట్లు తెలిపారు. గుట్టపై తనిఖీలు చేయగా 27 బ్యాగులలో 810 కేజీల నల్ల బెల్లంను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నాటుసారా తయారీ కోసం ఉన్న 450 లీటర్ల నాటుసారా బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. నాటుసారా తయారీ దారులు ఎవరో త్వరలోనే పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా టాస్కోర్స్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్‌తో పాటు ఎక్సైజ్ ఎస్ఐ రవి, చెల్లా, కానిస్టేబుల్‌లు రాఘవేందర్, తిరుపతిరెడ్డి, రవీందర్ గౌడ్, మహేష్, సిబ్బంది పాల్గొన్నారు



పోరాటాల పట్ల ఎమ్మెల్యే తీరు అభ్యంతరకరం

- ఆశాలతో మాట్లాడిన తీరును ఖండిస్తున్నాం
- సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల గద్వాల ఎమ్మెల్యే మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక టీఎన్‌జీఓ హాల్లో జరిగిన సీఐటీయూ జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమ్మెలో భాగంగా శుక్రవారం ధరూరులో ఆశాలు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చే సందర్భంగా ఆశాలతో ఎమ్మెల్యే మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందని పోరాటాలను చులకన చేసే విధంగా ఎమ్మెల్యే మాట్లాడటం తగదని అన్నారు. రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులుతో పాటు సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వివి. నరసింహ మాట్లాడుతూ మీరు రోడ్లెక్కి తిరగాలనుకుంటారు. రోడ్లమీద తిరగటం మీకు అలవాటైపోయింది, కమ్యూనిస్టుల మాట విని చెడిపోతున్నారు. మీకు పోయే పొద్దు వచ్చింది, కమ్యూనిస్టు పార్టీల వెంట ఉన్నన్ని రోజులు మీది రోడ్డు బతికే అయితది. మీకు న్యాయం జరగదు. మీ నాయకులు రోడ్డుమీద కూసుంటేనే పేరొస్తది అని మిమ్మల్ని దురుద్దేశపూర్వకంగా పోరాటాలు చేయిస్తున్నారు. అంటూ ఎమ్మెల్యే ఆశ వర్కర్లతో మాట్లాడటం దుర్మార్గమని మండిపడ్డారు. రోడ్ల మీద కూర్చొని మీ విలువలు మీరే పోగొట్టుకున్నారు. అంటూ నేను ఇక్కడ ఎమ్మెల్యేను నా దగ్గర సమ్మెలు చేయకూడదు అంటూ ఆషాలను బెదిరించే ధోరణిలో మాట్లాడటం సరికాదని అన్నారు. రోడ్ల మీద ఎక్కి పోరాటం చేస్తే కెసిఆర్ ప్రభుత్వం సమస్యలు తీర్చదు కేసీఆర్‌ను అడుక్కుంటేనే సమస్యలు పరిష్కారం అయితవి అంటూ తన భూస్వామ్య విధానాన్ని బయట పెట్టుకున్నారని కార్మికుల పోరాటాలను నీరుగార్చే ప్రయత్నం చేయటం సరికాదని అన్నారు. తెలంగాణకు ఐకాన్‌గా చెప్పుకునే కేసీఆర్ కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేయకుండానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించారు. పోరాటాల ద్వారా రాష్ట్రం సాధించుకుని పదవులు అనుభవిస్తూ ఇప్పుడు అదే పోరాటాలను చులకన చేసి మాట్లాడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీలు కార్మిక సంఘాల వెంట ఉండి అనేక పోరాటాలు చేసి రాష్ట్రంలో సమస్యలు సాధించి పెట్టిన చరిత్ర ఉందని కమ్యూనిస్టుల చరిత్రను ఒకసారి తెలుసుకోవాలని ఎమ్మెల్యేకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నుండి మొదలుకొని మంత్రులు ఎమ్మెల్యేల వరకు రాష్ట్రంలో జరుగుతున్న పోరాటాల పట్ల అసహనం వెళ్లగక్కుతున్నారని. పాలకులకు కమ్యూనిస్టులు అంటే భయం, పోరాటాలు అంటే అసహనం పెరిగిపోతుందన్నారు. అడిగినప్పుడు సమస్యలు పరిష్కారం చేస్తే కార్మికులు పోరాటాలు ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. అనేకసార్లు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా సమస్యలు పరిష్కారం కానందు వల్లే విధిలేని స్థితిలో సమ్మెలు చేయాల్సి వస్తోందని, సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వమే కార్మికులను సమ్మెలోకి నెడుతోందన్నారు. నాయకులకు పేరు రావాలనో లేక నాయకుల ఇమేజ్ పెంచుకోవాలనో కమ్యూనిస్టులు ఎప్పుడూ పోరాటం చేయరని సమస్య పరిష్కారం కోసం నిస్వార్థంగా నిక్కచ్చిగా కార్మికుల వెంట ఉండి పోరాటం



చేస్తారని కమ్యూనిస్టులను మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలన్నారు. రెచ్చగొడితే పోరాటాలు చేస్తున్నారంటూ మాట్లాడటం తగదని ఎవరో రెచ్చగొడితే వాళ్ళు పోరాటాలు చేయడం లేదని కడుపు మండి పోరాటం చేస్తున్నారని, వారితో గొడ్డు చాకిరి చేయించుకుంటూ వేధింపులకు గురి చేస్తున్నారని పనికి తగ్గ ఫలితం లేకపోవడం వల్ల సమ్మె చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు పోరాటం చేయకుండా ఆపాను అందుకే వారి సమస్యలు పరిష్కారం అయినాయి అని చెబుతున్న ఎమ్మెల్యే గారు వారి సమస్యలు ఎట్లా పరిష్కారం అయినయో వారి మంత్రులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు పిలిచి మంత్రులు హరీష్ రావు, సత్యవతి రాథోడ్ మాట్లాడి నిర్దిష్టంగా హామీ ఇచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమ్మె విరమణ జరిగిందని గద్వాల జిల్లా కేంద్రంలో కూడా అంగన్వాడీలు 18 రోజులు టెంట్ వేసుకుని సమ్మె చేశారని తెలిపారు. పోరాటాలను అపహాస్యం చేసే పద్ధతుల్లో మాట్లాడటం ఇప్పటికైనా మానుకోవడం మంచిదని సూచించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, నరసింహులు, మాలిక్ భాష, పాంటాన్న, నరసింహ, బుచ్చన్న, సామేలు, చెన్నమ్మ, సుజాత, రాధమ్మ నాగ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా కాంగ్రెస్

- కుచినెర్ల గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా
- తిరగబడదాం తరిమికోడదాం కార్యక్రమం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ

నవతెలంగాణ-ధరూర్



గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పరిధిలోని కుచినెర్ల గ్రామంలో తిరగబడదాం తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ హాజరై,గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు చేసిన అక్రమాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ మహిళ తల్లులకు అండగా ఉండేందుకు, వారికి భరోసానిచ్చేందుకు, మహిళా తల్లులను లక్షాధికారి మహాలక్ష్మిని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన గొప్ప పథకం మహాలక్ష్మీ పథకం కింద .మహిళా తల్లులకు ప్రతినెల 2500 రూపాయల నగదు అందజేస్తామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,కర్ణాటక ఎన్నికల్లో మహిళా తల్లులకు ప్రతినెల 2000 నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చాం..ఇచ్చిన హామీ మేరకు 1 కోటి 10 లక్షల మంది మహిళా తల్లుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి నెలకు ?2,000 జమ చేస్తున్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం,కర్ణాటకలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చిన వెనువెంటనే హామీని నెరవేర్చి మాట నిలుపుకున్నామని, తెలంగాణలోనూ వస్తున్నాం - ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు పోటీలో ఉంటున్న ప్రజలందరి ఆశీస్సులతో గెలిపించి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపాలని కుచినెర్ల గ్రామా ప్రజలను సరితమ్మ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,గట్టు కృష్ణమూర్తి,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సత్యనారాయణ, మహానంది రెడ్డి, నందిన్నె ఎంపిటీసి గీత, ఆంజనేయులు, సూరి,రామన్ గౌడ్, శేషాద్రి, విజయేంద్ర, గణేష్, కురువ గోవింద్, జంగిల్,ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, లక్ష్మణ్ ,జనార్ధన్, జంబయ్య, అద్దల నరసింహ, యర్సన్ దొడ్డి గోవింద్, తిరుమల్, నరేష్, పాండు, గుంతాబాయి శ్రీను, సద్దనోముపల్లి ఆంజనేయులు, ఇమ్మానేయిల్, శ్రీనివాస్ యాదవ్, వెంకట్రాములు, ఎకే, వెంకటన్న, సురేష్, జమ్మిచేడు రాము, రవి, కంబయ్య, నరసింహులు. ఆంజనేయులు, తిమ్మప్ప, వీరన్న గౌడ్, జన గౌడ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని గోర్లకాందొడ్డి, ఆలుర్, గట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్‌లో 200 మంది చేరారు. గోర్లకానదొడ్డి గ్రామం నుంచి 80 మంది చేరారు. ఆలుర్ గ్రామం నుంచీ 70 మంది చేరారు. లోకల్ గట్టు గ్రామం నుంచి 40 మంది చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి, గట్టు కృష్ణ మూర్తి, గట్టు సత్యనారాయణ,అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాసు గౌడ్, గోర్లకాందొడ్డి ఉపసర్పంచ్ నరసింహలు, తిమ్మప్ప, ఆలుర్ రవి, భీమన్న గట్టు నరసింహులు, తిమ్మప్ప, మీసాల ఆంజనేయులు, గంగబోతి మల్లేష్,జనార్ధన్ ,ఆనంద్ గౌడ్,జమ్మిచేడు వెంకటేష్, గోవింద్, గిరిని నరసింహులు, కృష్ణ ఉన్నారు.

గట్టులో అస్పిరేషన్ బ్లాక్

నవతెలంగాణ-గట్టు

మండల కేంద్రములో 'శిక్ష ఏక్ సంకల్ప కార్యక్రమంభారత ప్రభుత్వం పిలుపుమేరకు నీతి అయో గ్ ద్వారా ఎంపికైన 'అస్పిరేషన్ బ్లాక్' లలో శనివారం శిక్ష ఏక్ సంకల్ప కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా విద్యారంగానికి సంబంధించి ఏ ఏ ఇండికేటర్లలో అయితే వెనకబడి ఉన్నారో అటువంటి వాటిని అభివృద్ధి చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రతిభ కనపరిచినటువంటి విద్యార్థులను, ఉపాధ్యాయులను సన్మానించారు అదేవిధంగా డిజిటల్ పాఠ్యాంశాలు, జాయ్ ఆఫ్ లెర్నింగ్, బాలికల విద్య మొదలగు అంశాలపై నిర్వహించారుఈ కార్యక్రమంలో ఎంఈఓ కొండారెడ్డి, బ్లాక్ లెవెల్ ఆఫీసర్స్ కమల దేవి, ఏపీఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖచ్చితమైన ధరకే విక్రయించాలి

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలోని కిరాణా షాప్ యజమానులు కూల్ డ్రింక్స్‌ను ఎమ్మార్పీ ధరలకు విక్రయించడం లేదని సిపిఎం మండల కార్యదర్శి పి నరసింహ తహసిల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. కొందరు షాప్ యజమానులు కావాలనే అధిక ధరలకు కూల్ డ్రింక్స్ ను విక్రయిస్తున్నారని అట్టి షాప్ యజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వా రు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, రవి, రాజేష్ ,శ్రీకాంత్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

• ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సావిత్రమ్మ



నవ తెలంగాణ -ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సూపరింటెంట్ కు వినతి పత్రం అందిబీటం జరిగిందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు సావిత్రమ్మ అన్నారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులిమామిడి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం లో గత మూడు సంవత్సరాల నుండి రాని కేసీఆర్ కిట్టులు. అమౌంట్ తో సహా వెంటనే అందజేయాలన్నారు రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలని అలాగే పూర్తి స్థాయిలో మెడిసిన్స్ (మందులు) అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు ప్రహరీ గోడను నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం 12 గంటలుగా పని చేయాలని డిమాండ్ చేశారు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు వినతిపత్రంలో ఉన్న సమస్యలపై పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని పులి మామిడి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం సూపరింటెంట్ తెలపడం జరిగిందన్నారు వినతి పత్రం అందజేసిన వారిలో పి వై ఎల్ నాయకులు సిద్దు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శారద తో పాటు తదితరులు ఉన్నారు

దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ మరికల్

దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని 57 ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారకొండయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం శుక్రవారం రైతు వేదిక ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలే దళిత బంధ 57 ఉపకులాలకు నిరాశపరచిన దళిత బంధు మిగతా కులాలు అనగా ఒలియ దాసరి ,బేడ బుడగ జంగం, దొమ్మర ,బైండ్ల ,బ్యాటరీ, మాదాసి కురువ/ మాదారి ఈ కులాలు ఎస్సీలు కాదా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఎస్సీ 57 ఉపకులాలకు ఎందుకు ఇవ్వడం లేదని ఖండించారు. ఎస్సీలు అంటే రెండు కులాల ఒకసారి గుర్తు చేసుకోవాలి ఎస్సీలు అంటే 59 కులాలు గత 50 సంవత్సరాల నుండి మరికల్ మండలంలో జీవనం ముఖ్యంగా హెూలియా దాసరి, బేడ బుడగ జంగం, బైండ్ల ,దొమ్మర, బ్యాగారి ,కులాలకు తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక వర్షాకాలం వస్తే బస్టాండ్ , స్కూల్లో రాత్రిపూట నిద్ర పోతారు పూరి గుడిసెలో ఉంటూ జీవనం సాగిస్తారు. ఇది ప్రభుత్వానికి గుర్తు రాదా ఎలక్షన్ వచ్చినప్పుడు మాత్రమే వీరు ఓట్లు గుర్తుకొస్తాయా అని ప్రశ్నించారు. ఒకవేళ ఈ దళిత బందులో ఎస్సీ 57 ఉపకులాలకు సంబంధించిన వాటా రాకపోతే బిఆర్ఎస్ బుద్ధి చెబుతామని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు నారకొండయ్య, నారాయణపేట జిల్లా 57 ఎస్సీ ఉపకులాల ఉపాధ్యక్షులు మాదాసి కురువ రాచాల భీమరాజు, మాదాసి కురువ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి మల్లేష్, కృష్ణ చైతన్య, పుచ్చేళ్ళ వెంకటేష్, కుసూరు ఆశప్ప, ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు రేవల్లి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మాన రాజు, వెంకటయ్య, మరి కృష్ణ, మధు ,ఎస్ వెంకట రాములు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అఖిలభారత యాదవ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -నారాయణ పేట టౌన్

అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్లో యాదవ ఆత్మీయ మహాసభ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నేడు నిర్వహి స్తున్నట్లు టి. గోపాల్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం యాదవుల ఐక్యత కోసమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి జిల్లా నలుమూలల నుంచి యాదవ బంధువులు హాజరుకావాలని,జిల్లాలోని యాదవ విద్యార్థి యువజన ఉద్యోగ రాజకీయ ప్రజాప్రతినిధులతో పాటు అందరూ సామాజిక బాధ్యతలు కలిగిన వారందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ చైర్మన్ బాలరాజు యాదవ్ రాష్ట్ర అధ్యక్షుడు బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్ యాదవ రాష్ట్ర పదాధికారులు రమేష్ యాదవ్ వెంకట నరసయ్య యాదవ్ యశ్వంత్ యాదవ్ శ్రీనివాస యాదవ్ లడ్డు యాదవ్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ మాగనూర్

మాగనూరు మండల కేంద్రంలో జడ్పీహెచ్.ఎస్ మాగనూరు పూర్వ విద్యార్థి జనార్ధన్ అథ్లెటిక్స్ విభాగంలో భాగంగా సౌత్ జోన్ లో గోల్డ్ మెడల్ సాధించే హై జంప్లో తన ప్రతి మనకన వచ్చినటువంటి విద్యార్థినికి జడ్పీహెచ్ఎస్ మాగనూరు ఉపాధ్యాయ బృందం అంతా కూడా చేయూతనిస్తూ భవిష్యత్తులో ఇలాంటి అత్యున్నత పురస్కారాలకు తగు ప్రయత్నం గట్టిగా చేయాలని మానసిక ధైర్యాన్ని అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో ఉన్నటువంటి ఈ విద్యార్థికి పాఠశాల బృందం అందరు కూడా 15000 రూపాయలను ఇస్తూ పాఠశాల తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది.

విద్యార్థులకు ఘన సన్మానాలు

నవతెలంగాణ మాగనూర్

మాగనూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ ప్రతిభ విద్యా నికేతన్ లో చదివిన పూర్వ విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు పోదండంతో వారికి శ్రీ ప్రతిభవిద్యానికేతన్ యాజమాన్యము ఆధ్వర్యంలో తేదీ. 07.10.2023.శనివారం సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు ,గ్రామ పెద్దలు హాజరై విజయవంతం చేయడం జరిగింది.ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల మాట చదువు, ఉన్నత స్థానంలో నిలిపినది అన్నారు.9మంది విద్యార్థులు టీచర్, బ్యాంక్, ఆర్మీ, పోస్టల్, పోలీస్ శాఖ లలోఉద్యోగాలు పొందడం పాఠశాల లక్ష్యం నెరవేరింది అని ,ఈ ప్రయత్నం ఇంకా ఉన్నత లక్ష్యం చేరేలా ప్రతిభ యాజమాన్యం కృషి చేస్తామన్నారు.



బావిలో పడి వ్యక్తి మృతి

మల్దకల్ : మండల కేంద్రంలోని గట్టు తిమ్మన్న బావి లో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి మల్దకల్ మండల కేంద్రానికి చెందిన బెక్కు ధర్మేష్ వయసు 29 సంవత్సరాలు కులం బోయ వృత్తి వ్యవసాయం ఆర్ట్ మలకల్ అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితమే బావిలో పడినట్లు వారి కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది. 5 తారీకు సాయంత్రం నుండే ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. కానీ ఎక్కడో పోయి ఉంటాడనే ఉద్దేశంతో ఎక్కడ వెతకలేదని కుటుంబ సభ్యులు ఎస్సై కళ్యాణ్ కుమార్కి వివరించారు. తీరా చూస్తే ఈరోజు ఉదయం 7 10 2023 నాడు అటుగా పోయే వ్యవసాయ పొలం కూలీలు చూసి సమాచారం ఇవ్వడంతో పోలీస్ సిబ్బందితో ఎస్ఐ కళ్యాణ్ కుమార్ వెలికి తీసి గుర్తించమని మల్లకల్ గ్రామస్తులను కోరగా ఈ అబ్బాయి పేరు బెక్కు ధర్మేష్ వాళ్ళ నాన్న పేరు మల్లన్న అని చెప్పడం జరిగింది. వారికి సమాచారం అందించి వారి సమక్షంలో బెక్కుధర్మ బాడీని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సంఘటన విషయమై కుటుంబ సభ్యుల కోరిక మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

• సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భరత్ కుమార్, సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఆంజనే యులు



నవతెలంగాణ- మాగనూర్

మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో జరప తలపెట్టిన నిరవధిక సమ్మెను ఉద్దేశించి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భరత్ కుమార్, సీఐటీయూ జిల్లాకు కన్వీనర్ ఆంజనే యులు మాట్లాడుతూ శనివారంనాడు మాగనూరు మండలకేంద్రంలో నీ తాసిల్దార్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన తెలుపుచుండగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు ఇంతవరకు అమలు చేయకుండా కేవలం జీఓలకే పరిమితం అయ్యారని ప్రభుత్వ పాలనపై ధ్వజమెత్తారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు రాగి జావా పోయాలని,దసరా నుండి టిఫిన్ పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగా ఉందని మాట్లాడడం జరిగింది.గౌరవ వేతనం పేరు మీద ఇచ్చే వెయ్యి రూపాయల జీతాన్ని కూడా సక్రమంగా ఇవ్వకుండా ఈ మొత్తం విద్యా సంవత్సరంలో ఒక్క రూపాయి చెల్లించలేదని వారన్నారు 10 నెలలుగా అప్పులు చేసి పసిపిల్లలకు పౌష్టికాహారం తో పాటు కోడిగుడ్లను కూడా కిరాణం షాపుల్లో అరువుకు తెచ్చిన కార్మికుల బిల్లులు ఇవ్వలేదని వారు అన్నారు.పెండింగ్ బిల్లులు రావు, పెంచిన వేతనాలురావు,అప్పుల మీద అప్పులు చేసి కార్మికులు అప్పుల ఊబిలో కూరుకుపోయినా ప్రభుత్వం కనికరించకుండా మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష చూపడం సరికాదని , వెంటనే సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కార్మిక చట్టాలను , ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ హెల్త్ కార్డులు 50 సంవత్సరాలు నిండిన వాళ్లకు ఐదు వేల రూపాయల పెన్షన్ ప్రమాద మరణానికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా అమలు చేయాలని , గుర్తింపు కార్డులు అందివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు గొల్ల నరేష్, సాకేత్, బాబు, మాగనూరు మండలం మధ్యాహ్న భోజన సంఘం అధ్యక్షులు ప్రమీల, గౌసియా, శంకరమ్మ, లక్ష్మీ దేవమ్మ కృష్ణ మండల అధ్యక్షురాలు గంగమ్మ, మైమునా, ఎల్లమ్మ, మారెమ్మ, పార్వతీ, లింగమ్మ, వెంకటమ్మ, సత్యమ్మ, ఉమా దేవి, గజలమ్మ, రజియా, సాబ్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు : ఎస్పీ



నవతెలంగాణ మాగనూర్

పకడ్బందీగా సరిహద్దు చెక్ పోస్ట ఏర్పాటు. జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా ఏర్పాటు చేయబోయే చెక్ పోస్టును జిల్లా ఎస్పీ శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు శనివారం ఉదయం పరిశీలించారు. మాగనూరు మండలంలోని ఉజ్జెలి చెక్పోస్ట్ ఏర్పాటు గురించి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సరిహద్దు రాష్ట్రల భద్రత చెక్పోస్టను త్వరలో జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మాగనూరు మండలంలోని నేరేడ్గం, కర్ణాటక బార్డర్ లోని ఆజిలాపూర్ గ్రామల మధ్యలో ఉజ్జెలి చెక్పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్కడ విధుల్లో ఉండే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేకుల షెడ్డుతో చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ వారికి కావలసిన అవసరాలను మాగనూర్ ఎస్ఐ ఏర్పాటు చేస్తారని ఆ చెక్ పోస్టులో పోలీసులు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో ఉండి నిరంతరం 24ici7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, విలువైన వస్తువులు అక్రమ రవాణా జరుగకుండా ఈ చెక్ పోస్ట్ లలో నిరంతరం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీకాంత్ రెడ్డి, మాగనూరు ఎస్సై మల్లేష్, సతీష్ కుమార్, ఎమ్మార్వో అమీర్, గ్రామ సర్పంచ్, ఎక్స్ సర్పంచ్ రాజు, గ్రామ పెద్దలు తాయప్ప, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ -ఊట్కూర్

ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షల రూపాయలు ఆశా కార్యకర్తల చేత స్కూటమి డబ్బాలను మోపించే పద్ధతిని మానుకోవాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశా కార్యకర్తలకు వేచి ఉండే గదులను ఏర్పాటు చేయాలని ఎంతో శ్రమపడి ప్రభుత్వాసుపత్రిలకు రోగులను తీసుకొస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా యూనియన్ తో చర్చించి వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకురాలు. ఇందిరా, స్వప్న, యశోద, అమీనా బేగం, అనురాధ, సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ, జ్యోతి, ఆశ బి, పద్మ, రాధిక, ఆశమ్మ, రషీత బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ఊట్కూర్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఊట్కూర్



గ్రామ ఎంపిటిసి హనుమంతు పెద్ద త్రం ఎంపీటీసీ కిరణ్ అన్నారు ఆశ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు ఆశ వర్కర్లు చేస్తున్న కష్టం ఎక్కువ ఉందని పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు తదితర అంశాలపై వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నారాయణ మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ఊట్కూర్ : ఆశ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆశలకు ఫిక్స్ వేతనం 18 వేలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఆశలకు 5 లక్షల ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బిజెపి నాయకురాలు ప్రసన్నా రెడ్డి అన్నారు. శనివారం బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా కార్యకర్త లను ఉద్దేశించి మక్తల్ పట్టణంలో ఆమె మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గత 13 రోజుల నుండి ఆశ వర్కర్ నిరవధిక సమ్మె ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

• సమగ్ర శిక్ష అభియాన్ గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలపై ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా గణాంక అధికారి యం మధుసూదన్ రెడ్డి ప్రత్యేక అధికారులను ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం పెద్దకొత్తపల్లి కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర శిక్ష అభియాన్ ఎఫ్ఏఓ యం మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉన్న ఆహారపు స్టాక్ నాణ్యతను ఆయన పరిశీలించారు. కేజీబీవిలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఆహారం వివరాలు, వాటి నాణ్యత తదితర అంశాల పై ఆయన



నేరుగా విద్యార్థినులతో అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాల కిచెన్ పరిసరాలను, అందించే భోజనాన్ని పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో ఉదయం అందించే టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, సాయంత్రం స్నాక్స్ నాణ్యత ప్రమాణాలు ఎలా ఉంటాయని వివరాలను విద్యార్థినులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందించే ఆహారం, త్రాగునీటి నాణ్యతపై రాజీ పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. అక్కడ ఉన్న ఆహారపు స్టాక్ నాణ్యతను పరిశీలించారు.ఆహార నాణ్యత, త్రాగునీరు నాణ్యత తదితర అంశాలు నిశితంగా పరిశీలించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గమనించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన వస్తువులు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కిచెన్ శుభ్రంగా ఉంచడంతో పాటు, తాజా కూరగాయలు వాడాలని, కూరగాయలను శుభ్రం చేసుకొని వాడాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులతో ప్రత్యేక అధికారులు చర్చించి పాఠశాలలో కల్పించాల్సిన ఇతర వసతుల వివరాల ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ సూర్య చైతన్య, సిస్టమ్ అనాలిసిస్ సందీప్, కేజీబీవి ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

- జిల్లా సోడల్ అధికారి వెంకటరమణ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి వెంకటరమణ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జిల్లా సోడల్ అధికారి వెంకటరమగారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి చదువు చదవరాదని ఆడుతూ పాడుతూ విద్యనభ్యసించవచ్చని ఇష్టపడి చదవాలని సూచించారు. క్రమశిక్షణ గల విద్యార్థులు, యువత దేశానికి అవసరమని సూచించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి.

ఓటర్ జాబితా పై అవగాహన



నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు, ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో, ఆర్డీవో మరియు తాసిల్దార్ ఆధ్వర్యంలో, అఖిల పక్ష నాయకులతో, సమావేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశం రాబోయే ఎన్నికల్లో ఓటర్ల జాబితా యందు ఉన్నటువంటి తప్పులను సరి చేయడం జరిగిందని, మరికల్ మండల కేంద్రంలో ,జెడ్ పి హెచ్ ఎస్ తెలుగు మీడియం , మరియు జడ్పిహెచ్ఎస్ ఉర్దూ మీడియం, నందు ఎన్నికల బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటర్లకు తమ యొక్క పోలింగ్ చీటీలను, ఒక వారం ముందే వీఆర్ఏలు పంచడం జరుగుతుందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సిబ్బంది అన్ని రకాలుగా, చర్యలు చేపట్టడం జరుగుతుందని ,గ్రామ ప్రజలు కూడా పూర్తిగా సహకారం అందించాలని వారు కోరారు, అదేవిధంగా మరికల్ యందు ఆధార్ సెంటర్లు కొన సాగించాలని మరికెల్లో ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా ఉందని, అఖిలపక్ష నాయకులు ఆర్డీవో గారికి వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది, ఆర్డీవో రామ్ చంద్ర నాయక్ మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియ జేస్తామని, మండల కేంద్రంలో ఆదర్శ సెంటర్ కొన్ని సాగే విధంగా తగు చర్య తీసుకుంటామని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట ఆర్డిఓ రామచందర్ , మరికల్ మండల తాసిల్దార్ సునీత, గ్రామ సర్పంచ్ గోవర్ధన్ , ఎంపిటిసి గోపాల్, గొల్ల కృష్ణయ్య హరీష్, వేణు, బండ గుండ భాస్కర్ రెడ్డి,నాయకులు అధికారులు పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ

నవ తెలంగాణ ఊట్కూర్

మండల పరిధిలోని తిప్రస్ పల్లి గ్రామంలోని రెండవ అంగన్వాడి సెంటర్ లో ఆరు నెలల నుండి 36 నెలల పిల్లలకు ఒక్కొక్కరికి 16 గుడ్లు 2.5 కేజీల అమృతం స్థానిక సర్పంచ్ సుమంగళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అంగన్వాడి సెంటర్ కి తప్పకుండా పంపించాలని ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు

బతుకమ్మ చీరలు పంపిణీ



నవతెలంగాణ -మాగనూర్

ముక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి వారి ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరలను శనివారం రోజు మహిళలకు పంపిణీ చేశారు. భైరంపల్లి గ్రామంలో జడ్పిటిసి వెంకటయ్య ఎంపిటిసి ఎల్లారెడ్డి అదేవిధంగా కొత్తపల్లి ఓబులాపురం గ్రామాలలో సర్పంచులు అందజేశారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టత ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై మాట్లాడారు ప్రభుత్వం ఆడపడుచులకోసం పండుగ కానుకగా ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేస్తుందని జెడ్పిటిసి వెంకటయ్య ఎంపిటిసి ఎల్లారెడ్డి అన్నారు. అదేవిధంగా దసరా నవరాత్రి ఉత్సవాలు బతుకమ్మ పండుగలను మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మగానూర్ మండలం జడ్పీటీసీ వెంకటయ్య,ఎంపీటీసీ కె.ఎల్లారెడ్డి,గ్రామ సర్పంచ్ మంజుల రాఘవేంద్ర, ఉప సర్పంచ్ నవీన్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పురుషోతం,ఈశ్వర్ యాదవ్, సైదేస్, మల్లగౌడ్, బస్వరాజు, మహేందర్,ఆంజనేయులు గౌడ్,పాల్గొన్నారు.

